నమస్తే తెలంగాణ
నల్లగొండ

వాతావరణం
గరిష్ఠం 28.6°
కనిష్ఠం 13.4°

సోమవారం 1, జనవరి 2018 ntnews.com ntnalgonda.com పేజీలు : 16

నయా జోష్...

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- 2017కు వీడ్కోలు.. 2018కి స్వాగతం
- కాలనీలు, అపార్ట్‌మెంట్లలో ప్రత్యేక కార్యక్రమాలు
- రెస్టారెంట్లు, బేకరీల్లో ఆకర్షణీయమైన ఆఫర్లు

2017కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు జిల్లా ప్రజలు. ఆదివారం సాయంత్రం నుంచి ఆటపాటలతో ఉత్సాహంగా గడపగా అర్ధరాత్రి కాగానే కేకులు కట్ చేశారు.. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందం పంచుకున్నారు. వేడుకల సందర్భంగా విందు, వినోదాల కోసం రెస్టారెంట్లు, బేకరీలు ఆఫర్లు ప్రకటించగా..జనం సందడితో కనిపించాయి.

– నల్లగొండ, నమస్తే తెలంగాణ

ప్రతీ ఇంట్లో ఆనందోత్సాహాలు నిండాలి



నూతన సంవత్సరం సందర్భంగా విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి జగదీష్‌రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ఎన్నో కొత్త ఆశయాలతో లక్ష్యాలను సాధిస్తూ సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గత ఏడాదిలో విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో పెనుమార్పులు తెచ్చామన్నారు. కొత్త ఏడాది నుంచి రైతుల కళ్లల్లో వెలుగులు నింపాలని వ్యవసాయానికి 24 గంటల ఇస్తున్నామని, ఇదొక చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

7 లో..



జిల్లా కేంద్రంలో యువతీ యువకుల కేరింతలు

పక్కా ప్రణాళికలతో..

3 లో..

- సరికొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగు
- తమదైన ఆలోచనలతో ఏడాది కాలానికి ప్రణాళికలు
- వృత్తిపర, వ్యక్తిగత పనులపైన ప్రజా ప్రతినిధుల దృష్టి
- అధికారిక, సొంత ప్రణాళికల్లో జిల్లా అధికారులు



కాల గమనంలో నేటి నుంచి మరో కొత్త ఏడాది ప్రస్థానం ప్రారంభమైంది. గడిచిన సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు చెప్తూ.. నూతన ఏడాదిని సాదరంగా స్వాగతించారు జిల్లా జనులు. కొత్త పేజీలాగా తెరుచుకున్న సరికొత్త వార్షికంలో తమదైన లక్ష్యాలతో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరూ పక్కా లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాబోయే ఏడాదిలో చేపట్టాల్సిన పనుల గురించి ముందస్తుగానే ప్రణాళికలు వేసుకున్నారు. చదువు, వ్యాపారం, ఉద్యోగం, వృత్తి, వ్యక్తిగత జీవితాల్లో అవరోధాలు లేకుండా హాయిగా సాగడానికి ఆలోచనల మేడలు నిర్మించుకున్నారు. కొత్త సంవత్సరాన్ని మధురమైన జ్ఞాపకాలతో దిగ్విజయంగా పూర్తి చేసేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిల్లా ప్రజలు సరికొత్త ప్రణాళికలతో 2018లోకి ప్రవేశించారు.

– నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ

అందరి సహకారంతో సమగ్రాభివృద్ధి

- మైనింగ్ ద్వారా జిల్లాకు రూ. 35 కోట్ల ఆదాయం
- దేశ, రాష్ట్ర స్థాయిలో జిల్లాకు అవార్డులు : కలెక్టర్ గౌరవ్ ఉప్పల్
- మూడు గ్రామాలు మినహా భూరికార్డుల ప్రక్షాళన పూర్తి : జేసీ నారాయణరెడ్డి

11 లో...



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఉప్పల్, పక్కన జేసీ

వ్యవసాయానికి వెలుగులు

- నేటి నుంచి 24 గంటల విద్యుత్
- సమస్యల్లేకుండా ఏర్పాట్లు పూర్తి చేసిన ట్రాన్స్‌కో అధికారులు
- జిల్లాలో 75వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

వివరాలు 11 లో...



తెలంగాణ రాష్ట్రం వస్తే చీకట్లు అలుముకుంటాయని చేసిన విష ప్రచారాలను చీల్చుకుంటూ తెలంగాణ వెలుగుల్లోకి వచ్చింది. దేశంలోనే ప్రథమంగా టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసే కార్యక్రమ ప్రారంభించింది. ఇది గత జూలైలో జిల్లాలో ప్రయోగాత్మకంగా మొదలు కాగా.. 2018 నూతన సంవత్సరం తొలి రోజున అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అవుతోంది. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించాలని, అవసరం మేరకే విద్యుత్‌ను వాడాలని ప్రజాప్రతినిధులు,అధికారులు సూచిస్తున్నారు.

– నల్లగొండ క్రైం

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

చౌటుప్పల్ రూరల్ : గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఆదివారం మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామపరిధిలోని జిల్లెడుచెల్క గ్రామ శివారులోని చెట్లపొదల్లో లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 35 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి మృతదేహం గ్రామ శివారులోని చెట్లపొదల్లో పడి ఉండగా అటువైపు వెళ్లిన మేకల కాపరులు గుర్తించారు. దీంతో గ్రామపెద్దల సహకారంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఏసీపీ రమేశ్, సీఐ నవీన్‌కుమార్, ఎస్సై నవీన్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు పాలపిట్ట చుక్కల అంగి, బ్లూజీన్స్‌ప్యాంట్ ధరించాడన్నారు. మృతుడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, మృతదేహం ఆనవాలు చూసి నిన్న సాయంత్రం ఈ సంఘటనా జరిగినట్లు పోలీసులు తెలిపారు.

అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య

- మృతుడు 2016లో గ్రూప్-2కు ఎంపిక
- ఘటనా స్థలంలో సూసైడ్‌నోట్


మిర్యాలగూడ రూరల్ : జీవితంపై పెట్టుకున్న ఆశలకు అనారోగ్యం శాపమైంది. నయం కాని జబ్బుతో ఆయుష్షు తీరుతుందని నిర్ణయించుకున్న యువకుడు మానసిక వేదనకు గురై రైలుకింద ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్ పరిధిలో 115 కిలోమీటర్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు, స్థానికులు, రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల కేంద్రానికి చెందిన మోడెం బస్వీరెడ్డి, వరమ్మ దంపతుల మూడో కుమారుడు మోడెం శ్రీనివాసరెడ్డి(30) ఐబీఎస్(ఇర్రటబుల్ బౌల్ సిండ్రోం) వ్యాధి(జీర్ణాశయానికి సంబంధించింది)తో బాధపడుతున్నాడు. ఇటీవల వైద్య పరీక్షలు చేయించగా రిపోర్టులు నెగిటీవ్‌గా వచ్చాయి. ఆపరేషన్ చేసినప్పటికీ 6 నెలల నుంచి 2 సంవత్సరాల వరకే బతికే అవకాశముందని వైద్యులు తెలిపారు. ఇక ఆరోగ్యం కుదుటపడే పరిస్థితి లేదనుకున్న శ్రీనివాసరెడ్డి చివరకు తనువు చాలించాలని నిర్వహించుకున్నాడు. పట్టణంలోని రైల్వే స్టేషన్ పరిధిలో 115 కిలోమీటర్ వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా శ్రీనివాసరెడ్డి 2016లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష రాయగా ప్రస్తుతం సర్టిఫికెట్ వెరికేషన్ పూర్తికావడం గమనార్హం.



శ్రీనివాసరెడ్డి మృతదేహం, ఇన్‌సెట్లో(ఫైల్)

సూసైడ్ నోట్...

ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాసరెడ్డి మృతదేహం వద్ద రైల్వే పోలీసులకు సూసైడ్ నోట్ లభ్యమైంది. ఎవరిని ఎంక్వైరీ చేయనవసరం లేదని.. ఎవరిని ఇబ్బంది పెట్టవద్దని.. ఆరోగ్యం సరిగా లేకనే ఈ నిర్ణయం తీసుకుంటున్నాను అంటూ ఇటీవల పెళ్లి కుదుర్చుకున్న యువతికి, కుటుంబసభ్యులకు నన్ను క్షమించాలని, నాన్నను మంచిగా చూసుకోవాలని అని రాసి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా దవాఖానకి తరలించి అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.



మృతదేహం వద్ద లభ్యమైన సూసైడ్ నోట్



రోదిస్తున్న శ్రీనివాసరెడ్డి తండ్రి బస్వీరెడ్డి

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

- నలుగురికి తీవ్రగాయాలు

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా, నలుగురికి తీవ్రగాయాలయ్యాయి.

బైకు అదుపుతప్పి యువకుడు...

తిప్పర్తి : బైక్ అదుపుతప్పి కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని తిప్పలమ్మగూడం సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. తిప్పర్తి ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం కన్నెకల్‌కు చెందిన కే.ఫణింద్రసాయి(21) ద్విచక్రవాహనంపై తిప్పర్తి వచ్చి తిరిగి వెళ్తుండగా తిప్పలమ్మగూడం సమీపంలో కల్వర్టు వద్ద బైక్ అదుపు తప్పి కల్వర్టులో పడిపోయాడు. ఈ ఘటనలో ఫణింద్రసాయి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు మహేంద్రసాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు

దేవరకొండ, నమస్తే తెలంగాణ : గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన కుంభం రమేష్‌గౌడ్(25) కొంతకాలంగా దేవరకొండ పట్టణంలోని కోర్టు ఎదురుగా ఉన్న మెడికల్ షాప్‌లో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి తన స్వగ్రామం కందుకూరు నుంచి దేవరకొండకు వస్తుండగా ఖాదర్ మెమోరియల్ కళాశాల సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో రమేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సర్ధార్ తెలిపారు.



కుడకుడ రోడ్డు : డీసీఎం కిందపడ్డ బైకు

ఆటో బోల్తా.. ముగ్గురికి తీవ్రగాయాలు

మాల్ : ఆదుపు తప్పి ఆటోబోల్తా పడడంతో ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి గేటు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి మండల పరిధిలోని కురంపల్లి నుంచి మాల్‌కు ఆటోలో వస్తుండగా పోలేపల్లి రాంనగర్ గేటు సమీపంలో ఆటో ఆదుపుతప్పి బోల్తాకొట్టింది. ఈ ఘటనలో కురంపల్లి గ్రామానికి చెందిన చెవిటి మెగళయ్య, వనం సుమతి, గ్యార బ్రహ్మంకు తీవ్రగాయాలు కాగా, మరో అయిదుగురికి స్వల్పగాయాలయ్యాయి. తీవ్రగాయాలైన ముగ్గురిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించారు. ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.



కుడకుడ రోడ్డు : చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి

బైకును ఢీకొన్న డీసీఎం.. ఒకరికి తీవ్రగాయాలు

కుడకుడరోడ్డు : బైకును డీసీఎం ఢీట్టడంతో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం పిల్లలమర్రి నుంచి సూర్యాపేటకు వస్తున్న బైకును ఢీకొట్టింది. ఈ ఘటనలో బైకు ఉన్న వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని ఏరియా దవాఖానకి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు.



పక్కా ప్రణాళికలతో..



కొత్త ఏడాదిలో సరికొత్త లక్ష్యం.. ఒక్కొక్కరిది ఒక్కో ఆశయం.. గడిచిన ఏడాది అనుభవాలను కలుపుకొని ఉత్సాహంగా ప్రవేశించిన నూతన సంవత్సరంలో తమదైన లక్ష్య సాధనకు పరిశ్రమించేందుకు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికే ప్రణాళికలు రచించారు. వాటి సాధన కోసం పరిశ్రమించనున్నారు. జిల్లా ప్రముఖులు తమ తమ లక్ష్యాలను 'నమస్తే తెలంగాణ'తో పంచుకున్నారు.

– నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ

క్రీడాకారులకు చేయూతనిస్తా



నల్లగొండలో క్రీడలను అభివృద్ధి చేయడంతో పాటు జిల్లాను స్పోర్ట్స్ పరంగా ముందు వరుసలో నిలబెట్టేందుకు కృషి చేస్తా. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు చేయూతనిస్తా. ఉన్నత విద్య కోసం ఇబ్బందులు పడుతున్న బడుగు, బలహీన వర్గాలతో పాటు దళితులు, గిరిజనులకు సహాయం చేస్తా. ఈ ఏడాది మరింత ఎక్కువ మందికి సేవలందించేందుకు ప్రయత్నిస్తా.

– గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ

తుంగతుర్తిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..



వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను రెండోసారి సీఎంగా చూడడమే నా లక్ష్యం. అదే విధంగా గత 60సంవత్సరాల నుంచి తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఏ ప్రభుత్వాలూ అభివృద్ధి చేయనంతగా నా హయాంలో అభివృద్ధి చేసిన తృప్తి ఉంది. ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ నియోజకవర్గంగా తుంగతుర్తిని తీర్చిదిద్దడమే ధ్యేయం. అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపిస్తా.

– గాదరి కిశోర్‌కుమార్, ఎమ్మెల్యే, తుంగతుర్తి

ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా..



నూతన సంవత్సరంలో రాజకీయాలకు అతీతంగా అపదలో ఉన్న నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నా. కులమతాలకు అతీతంగా నావంతుగా రాజకీయాలతో సంబంధం లేకుండా సేవలందిస్తే అది అన్ని సేవలకన్నా గొప్పది. రాజకీయమే పరమావధిగా పెట్టుకోవాల్సిన అవసరం లేదు. నూతన సంవత్సరంలో నా నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై వారందరి కష్ట సుఖాల్లో ఓ కుటుంబ సభ్యుడిగా ఉంటూ వారికి అండగా ఉంటా.

– నల్లమోతు భాస్కర్‌రావు, ఎమ్మెల్యే, మిర్యాలగూడ

సర్కారు బడులను రెసిడెన్షియల్ స్కూళ్లుగా చేయడమే కల



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనేదే నా ఉద్దేశం. దీనికోసం సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లుగా ప్రభుత్వ పాఠశాలలను మార్చాలనే ప్రతిపాదన తెస్తున్నాం. దీంతో విద్యార్థులకు మంచి విద్య అందనుండగా ఆ విద్యార్థులతోనే వారి తల్లిదండ్రులను సైతం అక్షరాస్యులుగా మార్చే చర్యలు చేపడుతున్నాం. తల్లిదండ్రులు చదువుకుంటే పిల్లలను సైతం చదివిస్తారనే ఆలోచనలో భాగమే ఇది.

– పూల రవీందర్, ఎమ్మెల్సీ


నా బిడ్డను డాక్టర్ చేయాలన్నదే నా కల



నా కూతురు లక్ష్మీప్రియ ప్రస్తుతం ఇంటర్ చదువుతోంది. నాకు ఎప్పటి నుంచో డాక్టర్ వృత్తిపై మక్కువ. ఈనేపథ్యంలోనే నా కూతుర్ని డాక్టర్‌ను చేయాలని ఖచ్చితమైన నిర్ణయంతో ఉన్నా. అలాగే నా కొడుకు హిమవంత్‌కుమార్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు. చదువుల్లో చురుకుగా ఉండడంతో పైచదువుల కోసం విదేశాలకు పంపించాలని అనుకుంటున్నా. కొత్త సంవత్సరంలో నా ఆశయాలు నెరవేరాలని కోరుకుంటున్నా.

– రమావత్ రవీంద్ర కుమార్, ఎమ్మెల్యే, దేవరకొండ

ప్రతీక్ ఫౌండేషన్‌ను విస్తరించడమే ప్రధాన లక్ష్యం



ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాం. వచ్చే ఏడాది దేశ్‌పాండే ఫౌండేషన్‌తో కలిసి అన్ని ప్రాంతాలకు సేవలు విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నా. టాటా వారి సహకారంతో ఈనెల 5న మెగా జాబ్‌మేళా నిర్వహించి, యువతకు ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాం. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఫాంపాండ్స్, బోర్ రీచార్జి సర్వీస్, ఊట చెరువుల నిర్మాణం చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందించినం.

– కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే, నల్లగొండ

నకిరేకల్ రూపురేఖలు మారుస్తా..



నకిరేకల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా ముందున్న ప్రధాన కర్తవ్యం. బ్రాహ్మణ వెల్లంల, అయిటిపాముల ప్రాజెక్టులను పూర్తి చేయించి నీరందిస్తా. నకిరేకల్ పట్టణ సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేసే లక్ష్యంలో భాగంగా నగర పంచాయతీగా, మున్సిపాలిటీగా మార్పు చేయిస్తాం. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో గ్రామీణ ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ మార్పు చేసి సీసీరోడ్ల ఏర్పాటు, అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తాను.

–వేముల వీరేశం, ఎమ్మెల్యే, నకిరేకల్

పథకాలు ప్రజలకు చేరేలా చొరవ చూపుతా..



ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి సాధ్యం. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు చేరేలా అహర్నిశలు కృషి చేస్తా. కొత్త ఏడాదిలో రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా అవుతుంది. ఇది చరిత్రాత్మకమైన పథకం. బంగారు తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

– మందుల సామేలు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్

జిల్లాలో పర్యాటక ప్రాంతాలను చుట్టొస్తా..



ఈ యేడాది నా కుటుంబ సభ్యులతో కలిసి జిల్లాలో పర్యటిస్తాం. పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తాం. ఈ మేరకు జనవరిలోనే ప్రణాళికలు వేసుకుంటాం. జిల్లాను అభివృద్ధిపథంలో నడిపించడానికి వ్యక్తిగతంగా నాయకత్వ లక్షణాలు చాలా అవసరం. మరింత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునేందుకు కృషి చేస్తా. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకునేందుకు ప్రయత్నిస్తా.

– కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

లండన్, సింగపూర్ టూర్‌కు వెళ్తా..



కొత్త ఏడాది నా కుటుంబ సభ్యులతో కలిసి లండన్, సింగపూర్ టూర్‌కు వెళ్తా. అక్కడి కొత్త విషయాలు తెలుసుకుంటా. నా భార్య లెక్చరర్‌గా పనిచేస్తోంది. ఆమె ఉద్యోగం పర్మనెంట్ కావాలని కోరుకుంటున్నా. మా తల్లిని బాగా చూసుకుంటా. 2017 సంవత్సరంలో దుబాయ్ వెళ్లాను. ఈ ఏడాది కూడా విదేశాలకు వెళతాను. ఈ యేడాది నూతన టెక్నాలజీతో ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తా.

– డీవీ శ్రీనివాసరావు, ఎస్పీ, నల్లగొండ జిల్లా

నా కుమారుడికి మెడికల్ పీజీలో సీటు రావాలి



నా కుమారుడు ఎంబీబీఎస్ చేశాడు. ఈ ఏడాది జనవరి 7న పీజీ కోసం పరీక్ష రాస్తున్నాడు. జనరల్ సర్జన్ చేయాలనేది అతడి కోరిక. ఆ సీటొస్తే ఈ ఏడాది అంత కన్నా సంతోషం మరొకటి లేదు. సూర్యాపేట జిల్లాలో ఎస్పీగా రావడం 2017లో నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. ఆ అనుభవంతో 2018లో జిల్లాలో నాకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంటా. కుటుంబపరంగా మంచిగా సెటిల్ అవ్వాలనేదే నా కోరిక.

–ప్రకాష్‌జాదవ్, ఎస్పీ, సూర్యాపేట జిల్లా

ఫారిన్ టూర్‌కు ప్లాన్ చేస్తా..



కుటుంబంతో కలిసి ఈ సంవత్సరంలో ఫారిన్ ట్రిప్ వెళ్లేందుకు ప్రణాళిక తయారు చేసుకుంటా. జీవితంలో వస్తున్న అనుభవాలను అనుకూలంగా మార్చుకుని ముందుకు సాగుతా. మా ఊరిలో 2018వ సంవత్సరంలో మిత్రులు, తోటి విద్యార్థులు, దాతల సహకారంతో నేను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలను అన్ని హంగులతో కార్పొరేట్ స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతా. నా భార్య మాస్టర్ ఆఫ్ లా చదవాలని నిర్ణయం తీసుకుంది. ఆమెకు నా వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తా.

– నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్, నల్లగొండ జిల్లా

మా పాప పదో తరగతిలో టాప్‌లో నిలవాలనేదే కోరిక



ఒక జిల్లా విద్యాధికారిగా జిల్లాలో ఉండే విద్యార్థులకు అన్ని విధాలుగా బాగోగులు చూసుకుంటూనే నా పిల్లల విద్య గురించి ఆలోచించాల్సి ఉంది. ఎందుకంటే మా పాప ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయనున్నది. మంచి మార్కులతో టాప్‌లో నిలవాలన్నదే నా ప్రధాన కోరిక. మా పాపతో పాటు జిల్లాలో ఉన్న ప్రతి విద్యార్థి ఈ ఏడాది మంచి మార్కులతో ఉత్తీర్ణులైతే అంతకంటే ఎక్కువ సంతోషం ఎవరికీ ఉండదు. ఈ ఏడాది కచ్చితంగా ఉత్తమ ఫలితాలు సాధిస్తాం.

– వెంకటనర్సమ్మ, డీఈఓ, సూర్యాపేట జిల్లా

ఉన్నత విద్యాభ్యాసం చేస్తా..



ఈ ఏడాది అవకాశం ఉంటే ఉన్నత విద్యాభ్యాసం చేస్తా. నూతన సంవత్సరంలో క్రమశిక్షణను మరింత పెంచుకుంటా. వేదాలు, ఉపనిషత్తులు పఠించడం చాలా ఇష్టం. వాటిని ఈ ఏడాది పూర్తి స్థాయిలో అమలు చేస్తా. పుస్తకాలు చదివే అలవాటును మరింత పెంచుకుంటా. జ్ఞానం మరింత పెంపొందించేందుకు కృషి చేస్తాను. యోగ సాధన చేస్తాను.

– జైని చైతన్య, డీఈఓ, నల్లగొండ జిల్లా

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంక్ సాధించడమే లక్ష్యం



స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హుజూర్‌నగర్ నగర పంచాయతీని రాష్ట్రంలోనే అత్యున్నత స్థానంలో ఉంచడమే తన లక్ష్యం. అన్ని రకాల ఏర్పాట్లును చేశం. ఆ దిశగా అడుగులు వేస్తున్నాం. రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో నగర పంచాయతీని విశేషంగా అభివృద్ధి చేస్తున్నా. ఇంకా మరింత అభివృద్ధికి లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. వాటిని నూతన సంవత్సరంలో సాధిస్తాం.

– దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, నగరపంచాయతీ చైర్మన్, హుజూర్‌నగర్, సూర్యాపేట జిల్లా

నిరుపేద పిల్లల ఉన్నత చదువులకు సహకరిస్తా



చదువులో రాణిస్తూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కొందరు విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఈ సంవత్సరం సహకారం అందించాలని నిర్ణయించుకున్నా. అదే విధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నిజమైన నిరుపేదలకు అందించేందుకు వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటా. వ్యక్తిత్వ వికాసంతో పాటు నాయకత్వ లక్షణాలను కూడా మరింత పెంపొందించుకునేందుకు కృషి చేస్తా.

– భీమ్యానాయక్, డీఆర్‌ఓ, నల్లగొండ జిల్లా

ఆరోగ్యానికే ప్రథమ ప్రాధాన్యం



ఈ ఏడాది ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని నిర్ణయించాను. ఎందు కంటే ఆరోగ్యం మంచిగా ఉంటేనే ఉద్యోగంలో మంచిగా రాణిస్తామనే నమ్మకం ఉంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ ఏడాది ఎక్కువ సమయం కేటాయిస్తా. గడిచిన ఏడాది అనుభవాలతో నూతన సంవత్సరంలో మంచి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవడానికి సిద్ధంగా ఉంటాం.

– పి.యాదిరెడ్డి, డీఆర్‌ఓ, సూర్యాపేట జిల్లా

ఎస్ఐ గౌరునాయుడుకు సీఐగా ఉద్యోగోన్నతి


గౌరునాయుడు

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ విజయపురినార్త్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గౌరునాయుడు సీఐగా ఉద్యోగోన్నతి పొందారు. వెస్ట్‌జోన్ సీఐగా ఉద్యోగోన్నతి పొందిన గౌరునాయుడు ఆదివారం తోటి ఉద్యోగులు, స్థానికులు అభినందించారు.

'ముదిరాజ్ మహాసభ రథయాత్రను జయప్రదం చేయాలి'

నిడమనూరు : ముదిరాజ్‌ల హక్కుల సాధనకు తలపెట్టిన రథయాత్రను జయప్రదం చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పిడిగం నాగయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు వెలుగు రవి అన్నారు. ఆదివారం మండలంలోని తుమ్మడం కోటమైసమ్మ ఆలయ సమీపంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో జరిగిన ముదిరాజ్ రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. ముదిరాజ్‌లను బీసీ-డి నుంచి బీసీ-ఏలో చేర్చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాశిక హనుమయ్య, మండలాధ్యక్షుడు కొప్పుల శ్రీనివాస్, కోటమైసమ్మ ఆలయ ఫౌండర్ ట్రస్టీ చౌటి ఆంజనేయులు, బుయ్య సైదులు, పొన్నెబోయిన యాదగిరి, మెరుగు రామలింగయ్య, కోట్ల సైదులు, నరాల శ్రీను, అన్నెబోయిన కొండలు, యల్లయ్య, సోమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

రాజేశంగౌడ్ నియామకంపై హర్షం

నాగార్జునసాగర్ : తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం అధ్యక్షుడిగా రాజేశంగౌడ్‌ను నియమించినందుకు ఆల్‌ఇండియా గౌడ సంఘం తెలంగాణ విభాగ మహిళ అధ్యక్షురాలు నిమ్మల ఇందిరా హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు.

ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలి : డీఎఫ్ఓ


రంగుండ్ల పంచాయతీ సమస్యలను తెలుసుకుంటున్న డీఎఫ్ఓ రవి

తిరుమలగిరి(సాగర్) : గ్రామాల్లో మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిర్మించుకొని ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని డీఎఫ్ఓ రవి అన్నారు. ఆదివారం మండలంలోని రంగుండ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరించాలని కోరారు. గ్రామాల్లో మరుగుదొడ్డి నిర్మించుకునేలా గ్రామస్తులు కృషి చేయాలన్నారు. మరుగుదొడ్డి నిర్మించుకొని ఓడిఎఫ్, స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులు కంకణబద్ధులు కావాలని కోరారు. కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారి భవానీశంకర్, స్థానిక సర్పంచ్ ఆంగోత్ భగవాన్‌నాయక్, గ్రామస్తులు పంతునాయక్, శ్రీనునాయక్, దస్రునాయక్, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ, వాలీబాల్ పోటీలు



పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు

హాలియా, నమస్తే తెలంగాణ : మండలంలోని పంగవానికుంటలోని సన్‌రైజ్ పాఠశాలలో నెహ్రూ యువకేంద్రం, పంగవానికుంటతండ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. వాలీబాల్ పోటీల్లో పంగవానికుంట యూత్ మొదటి బహుమతిని, సన్‌రైజ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల జట్టు రెండవ బహుమతి, ఫ్రెండ్స్ యూత్ మూడవ బహుమతిని, కబడ్డీలో అల్వాల ఎక్స్‌రోడ్డు మొదటి బహుమతి, పంగవానికుంటతండా రెండవ బహుమతి, మూడవ బహుమతిని పంగవానికుంటతండా జట్లు గెలుచుకున్నాయి. అనంతరం గెలిచిన క్రీడాకారులకు జిల్లా నెహ్రూ యూత్ సంఘటన కోఆర్డినేటర్ మనోరంజన్, జడ్పీటీసీ యడవెల్లి నాగమణి, సర్పంచ్ ఉడ్తూరు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ బొడ్డుపల్లి పద్మ, గ్రామ నాయకులు తేరా భిక్షంరెడ్డి, తేరా రంగారెడ్డి, వెంకటనారాయణరెడ్డి, తుమ్మలూరి వెంకట్‌రెడ్డి, ప్రియాంకరాము, రంగనాయక్, భాస్కర్‌నాయక్, దత్తునాయక్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో వ్యవసాయాధికారి కార్యాలయం

త్రిపురారం మండలకేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. కార్యాలయ గోడలు బీటలు బారడంతో పాటుగా గోడ పెచ్చులు ఊడిపోతున్నాయి. పగుళ్ల వద్ద మొక్కలు మొలుస్తున్నాయి. వర్షం వచ్చినప్పుడు వర్షపు నీరు కూడా పైకప్పు నుంచి కారి కార్యాలయంలోకి చేరుతుంది. దీంతో కార్యాలయం రికార్డులు సైతం తడిసి ముద్దవుతున్నాయి. శిథిలావస్థకు చేరిన కార్యాలయంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులను నిర్వర్తిస్తున్నారు. అధికారులు స్పందించి కార్యాలయానికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. – త్రిపురారం


మండల వ్యవసాయాధికారి కార్యాలయం


గోడలపై మొలుస్తున్న మొక్కలు


గోడలకు ఊడిన పెచ్చులు


సమావేశంలో మాట్లాడుతున్న రవినాయక్

ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా టీఆర్‌ఎస్వీ : రవినాయక్

హాలియా, నమస్తే తెలంగాణ : ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు టీఆర్‌ఎస్వీ వారధిగా పనిచేస్తుందని ఆ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవినాయక్ అన్నారు. ఆదివారం పెద్దవూర మండలంలోని పులిచర్ల గ్రామంలో జరిగిన టీఆర్‌ఎస్వీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను టీఆర్‌ఎస్వీ వాడవాడలా విస్తృతంగా ప్రచారం చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజునాయక్, రమేష్‌గౌడ్, విజయ్, నరేష్, చందు, మణిలాల్, శివ, మోహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.


జానారెడ్డిని కలిసిన ముదిరాజ్‌సంఘం నాయకులు


సీఎల్పీ నేత జానారెడ్డితో ముదిరాజ్ సంఘం నాయకులు

హాలియా, నమస్తే తెలంగాణ : నియోజకవర్గానికి చెందిన పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా డబుల్‌బెడ్రూం ఇళ్లు, పెన్షన్ మంజూరు చేయించాలని జానారెడ్డిని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కట్ల రామాంజి, జినకల ప్రసాద్, మేకల పరమేష్, నరాల ఇంద్రకిరణ్, జినకల మధు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబురాలు

హాలియా, నమస్తే తెలంగాణ : నాగార్జునసాగర్ నియోజకవర్గవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాత సంవత్సరం 2017కు వీడ్కోలు పలికి నూతన సంవత్సరం 2018కు స్వాగతం పలికారు. రాత్రి కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.


నాగార్జునసాగర్‌లోని బేకరీ దుకాణంలో నెలకొన్న సందడి

కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

• జడ్పీచైర్మన్ నేనావత్ బాలూనాయక్

దేవరకొండ, నమస్తేతెలంగాణ: కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జడ్పీచైర్మన్ నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయనను శాలువాతో సన్మానించి టీఆర్ఎస్వీ నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఫల్యాలను పక్కకు పెట్టి కొత్త ఆకాంక్షలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. టీఆర్ఎస్వీ విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ముందుండి మరింత పటిష్ట స్థితికి ఎదగాలని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, నేనావత్ పాండు నాయక్, ఎండీ ఖదీర్, కొర్ర నాగరాజు, జటావత్ స్వామి, సభావట్ నరహరి, రమావత్ బాబురాం, కుమార్, మురళి ఉన్నారు.


జడ్పీచైర్మన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకులు


మాల్ : కేక్ తినిపించుకుంటున్న నాయకులు


దేవరకొండలో కేక్ తినిపించుకుంటున్న టీఆర్ఎస్వీ నాయకులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

దేవరకొండ పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను యువత ఆదివారం అర్ధరాత్రి ఘనంగా జరుపుకుంది. 2018 నూతన సంవత్సరానికి ఘనంగా ఆహ్వానం పలికారు. కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని బేకరీల వద్ద కేక్‌ల కొనుగోళ్ల సందడి నెలకొంది. టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు వేముల రాజు, టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, ప్యారడైజ్ బేకరీ ప్రొప్రైటర్ జెల్ల వెంకటేశ్, ముక్కురోజు రాజు, పాతనబోయిన దుర్గాప్రసాద్, కాకతీయ రమేష్, బైట్ కంప్యూటర్స్ మహమూద్, హరీష్, నరేష్ ఉన్నారు.

మాల్: చింతపల్లి మండలంలోని గొల్లపల్లిలో జడ్పీటీసీ జటావత్ హరినాయక్, సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. మిఠాయి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆనంద్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని కొండమల్లేపల్లి పట్టణంలో ఆదివారం యువకులు, విద్యార్థులు కలిసి 2018కి స్వాగతం పలికేందుకు పట్టణంలోని మిఠాయి షాపుల వద్ద సందడిగా నెలకొంది. ఆదివారం రాత్రి కేక్‌కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షాలు తెలుపుకున్నారు.

డిండి : నూతన సంవత్సర వేడుకలు మండల ప్రజలు ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి 12గంటలకు కేక్‌కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలు కేక్‌లు, మిఠాయిలు కొనుగోలు చేసేందుకు బేకరీలవద్ద ప్రజల సందడి నెలకొంది.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే


చందంపేట : శివాలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట : ఆలయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో శివాలయాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మండలంలో ఉన్న ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. కంబాలపల్లి గ్రామ పరిధిలో ఉన్న శివాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. శివాలయానికి రోడ్డు మార్గంతో పాటు ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. పొగిళ్ల గ్రామ పరిధిలో ఉన్న గవ్వలసరి ప్రాజెక్టు ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు సాగు నీరందించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. గవ్వలసరి లిఫ్టుతో మండలంలోని గ్రామాలకు సాగు, తాగు నీరు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట దేవరకొండ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, మాజీ సర్పంచ్ వాంకునావత్ బిక్యా నాయక్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు టీవీఎన్‌రెడ్డి, వెంకటేశ్వర్ రావు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడు కొండల్ యాదవ్, మల్లారెడ్డి, మున్నయ్యయాదవ్, మల్లేష్ యాదవ్, న్యాయవాది ఉమాశేఖర్, వెంకటయ్య, పరమేష్ యాదవ్, బోడయ్య, అంజయ్య, విఠల్ రెడ్డి, ఎస్ఐ సతీష్ కుమార్ ఉన్నారు.

రాములమ్మ చిత్రపటానికి నివాళి... మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్యకు వరుసకు చిన్నమ్మ అయిన ముత్యాల రాములమ్మ దశ దినకర్మకు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ హాజరయ్యారు. రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట దేవరకొండ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, ముచ్చర్ల ఏడు కొండల్, వెంకటేశ్వర్ రావు, టీవీఎన్ రెడ్డి, మల్లారెడ్డి, మున్నయ్య యాదవ్, మల్లేష్‌యాదవ్, విఠల్ రెడ్డి, వెంకటయ్య, బిక్యా నాయక్, పరమేష్ యాదవ్, అంజయ్య, బోడ మల్లయ్య పాల్గొన్నారు.

క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి

దేవరకొండ, నమస్తేతెలంగాణ: క్రిస్టియన్ల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఈనెల 5న హైదరాబాద్‌లో క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ ప్రార్థన దినోత్సవం పోస్టర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు రెవ డి ఇమాన్యూయేల్, నగరపంచాయతీ చైర్మన్ మంజ్యానాయక్, జడ్పీటీసీ నర్సింహ, పొన్నెబోయిన సైదులు, అంకూరి దేవయ్య, పగిడిమర్రి రాములు ఉన్నారు.

బంగారుతెలంగాణ సాధనే లక్ష్యం : టీఆర్ఎస్వీ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి: బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని టీఆర్ఎస్వీ రాష్ట్రనాయకుడు కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు. ఆదివారం టీఆర్ఎస్వీ , బాలునాయక్ యువసేన ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్, వాల్ పోస్టర్‌ను స్థానిక పాలశీతలీకరణ కేంద్రంలోఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు కైసర్‌ఖాన్, ఖదీర్, రజనీకాంత్, కోటి, ప్రభు, సాయితేజ, అనిల్, నాని, శివ, కుమార్, ఉదయ్ ఉన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

మాల్: చింతపల్లి మండల పరిధిలోని మాల్‌లో గంజి శ్రీనివాస్ గురుస్వామి గృహంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాముల మల్లోజు జగతయ్యచారి, మట్టి యాదయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎం. శ్రీనివాస్, నర్సింహ, ఆంజనేయులు, పరమేశ్వర్, అక్ష్మణ్ ఉన్నారు.

రమేష్ కుటుంబానికి ఆర్థికసాయం

చింతపల్లి : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఉపాధ్యాయుడు వెంపటి శ్రీరాంరమేష్ అంత్యక్రియల్లో ఆదివారం మండల విద్యాధికారి గురువారావు పాల్గొన్నారు. మృతికి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన దహన సంస్కారాల కోసం రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట వోలి సుధీర్ కుమార్, శివ రంగాచారి, రాజేష్, శేషు, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

నేటి నుంచి 'అయ్యప్ప'ఆలయ వార్షికోత్సవాలు

డిండి : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవాలు ఈనెల 1,2,3తేదీల్లో నిర్వహించబడుతుందని ట్రస్టు సభ్యుడు శ్రీనివాసాచారి ఒక ప్రకటనలో తెలిపారు. 1న ధ్వజారోహణ, అఖండ దీపారాధన, సకలదేవత హోమం, పూర్ణాహుతి హారతి మంత్ర పుష్పం, గణపతి సుబ్రహ్మణ్యస్వామి అష్టోత్తర శతనామార్చన, అన్నదానం, స్వామివారి ఊరేగింపు, 2న గణపతి సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామి రుద్రాభిషేకం, దూప,దీప, నైవేద్య హారతి మంత్రపుష్పం, లక్ష కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భజనలు, మహాపడిపూజ, 3న అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు.

నేడు సాయి సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు, హోమం

చింతపల్లి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయంలో సోమవారం సాయి నాధుడికి, శివుడికి ప్రత్యేక అభిషేకాలు, యాగ శాలలో గణపతి హోమం, రుద్ర హోమం, చండీయాగం ప్రత్యేకంగా నిర్వహించబడునని ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్మన బాలూనాయక్

టీఎస్‌పీటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరకొండ, నమస్తేతెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం(టీఎస్‌పీటీఏ) 2108 క్యాలెండర్‌ను ఆదివారం జడ్పీ చైర్మన్ నేనావత్ బాలూనాయక్ పట్టణంలోని ఆయన గృహంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యా వ్యాప్తికి ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పున్న వెంకటేశ్వర్లు, ఎంపి సిరాజ్‌ఖాన్, కొండల్‌రెడ్డి, బిక్కునాయక్, రవినాయక్, కొర్ర రాంసింగ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు పి.బుచ్చిరెడ్డి, శ్రీనివాసులు, గణేశ్, షరీఫ్, జగన్ తదితరులు ఉన్నారు.

తెస్సా ఆధ్వర్యంలో కవి సమ్మేళనం


దేవరకొండ, నమస్తేతెలంగాణ: తెలంగాణ సాహిత్య సాంస్కృతిక అధ్యయన వేదిక (తెస్సా) ఆధ్వర్యంలో ఆదివారం 2017కు వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2018 స్వాగతం పలుకుతూ స్థానిక గ్రంథాలయంలో కవిసమ్మేళనం నిర్వహించారు. కవితాగానం చేస్తూ తెలుగుభాషా గొప్పదనంపై పాటలు, పద్యాలు ఆలపించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పొలిశెట్టి భిక్షపతి, తెస్సా కవులు పర్చా వాసుదేవరావు, ఉడుత సలేశ్వర్‌రావు, ఎండీ రంజాన్ బేగ్, గడ్డం భిక్షమయ్య, ఉప్పునూతల కృష్ణయ్య, మెరుగు శ్రీనివాస్, ఉడుత వెంకట్‌రావు, ముశ్నీ సత్తయ్య, ముశ్నీ అంజన్‌కుమార్, బిక్కుమాళ్ల లక్ష్మీనారాయణ, శ్రీవల్లి, నిఖత్, జెల్లా అంజయ్య, యాదగిరి, హరికృష్ణ, శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచార హక్కు ప్రజాపరిరక్షణ సంక్షేమ సమితి నూతన కార్యవర్గం


నియామకపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు సంజీవ్

దేవరకొండ, నమస్తేతెలంగాణ: సమాచార హక్కు ప్రజాపరిరక్షణ సంక్షేమ సమితి దేవరకొండ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానికంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా దాసరి సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా చిత్రాల నవీన్, ఉపాధ్యక్షుడిగా ఐతరాజు లక్ష్మీగణేశ్, కార్యవర్గ సభ్యులుగా శంకర్, అభిలాష్, శ్రీనాథ్, సంతోష్, లీలానాథ్, ఎకుల సాయికుమార్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కంభంపాటి రాకేష్, ప్రధాన కార్యదర్శి మునాస ప్రసన్న కుమార్, నాయకులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా రవి


తేలుకుంట్ల రవి


మోహనయ్య

దేవరకొండ, నమస్తేతెలంగాణ: వాసవీ క్లబ్ దేవరకొండ నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తేలుకుంట్ల రవి, కార్యదర్శిగా గట్టు మోహనయ్య, కోశాధికారిగా ఇడుకుళ్ల పుల్లయ్యతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినేట్ జాయింట్ సెక్రటరీ ఎచ్చ చంద్రయ్య, గోవిందు కొండయ్య, గుద్దేటి జంగయ్య, వాస వెంకటేశ్వర్లు, గూడెల్లి వెంకటయ్య, కొత్త సుబ్బారావు ఉన్నారు.

మిర్యాలగూడ

ntnews.com ntnalgonda.com

పశుపోషణతో ఆర్థికంగా ఎదగాలి


బర్రెకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేస్తున్న ఏడీ వెంకట్‌రెడ్డి

• పశుసంవర్ధకశాఖ ఏడీ వెంకట్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్ : పాడి రైతులు పశు పోషణపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని పశు సంవర్ధకశాఖ ఏడీ జూలకంటి వెంకట్‌రెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని రామచంద్రగూడెం, చౌదరికాలనీ, చైతన్యనగర్‌లో సుమారు 458 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత నీరు, పశుగ్రాసం కారణంగా జీవాలకు, పశువులకు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్యురాలు నాయిని దుర్గరమాదేవి, వీఎల్‌ఓ వెంకటేశ్వర్లు, జేవీఓ సైదులు, జానిపాష, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నైజాం మున్నూరుకాపు యువజన సంఘం కమిటీ ఎన్నికపై హర్షం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో ఈ నెల 30న జరిగిన నైజాం మున్నూరుకాపు యువజన సంఘం పట్టణ కమిటీ ఎన్నికపై ఆదివారం యువజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ యువ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలగిరి అంజి మాట్లాడుతూ మున్నూరు కాపు యువజన సంఘం పట్టణ గౌరవాధ్యక్షుడిగా మధుకుమార్, పట్టణాధ్యక్షుడిగా ప్రవీణ్‌నాయుడు, ఉపాధ్యక్షుడిగా కృష్ణచైతన్య ఎన్నికకావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అజయ్, నరేష్, శ్రీకాంత్, అనిల్, సాయి, శివ, ప్రశాంత్, వెంకట్, శ్రవణ్, కేశవ్ పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న ఎన్‌బీఆర్ ఫౌండేషన్ సభ్యుడు సోహెల్

రక్తదానంతో ప్రాణదాతలు కావాలి

• ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ టౌన్ : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏరియా దవాఖానలో ఏబి-పాజిటీవ్ రక్తం అవసరముండగా ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీక్యాతండాకు చెందిన గర్భిణి మహిళ అయిన ధారావత్ పద్మకు అత్యవసరమున్నట్లు తమకు సమాచారం అందించడంతో తమ ఫౌండేషన్ సభ్యుడు ఎస్‌కే.సోహెల్ వెంటనే స్పందించి ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి వజ్రం, కోటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : పట్టణంలోని మార్కెండేయ ఫంక్షన్‌హాల్‌లో పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు తిప్పన విజయసింహారెడ్డి ఆవిష్కరించారు.


మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని రామచంద్రగూడెంలో ప్రొఫెషనల్ కొరియర్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆవిష్కరించారు.

ప్రజా సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : సిద్ధార్థ


సిద్ధార్థను సన్మానిస్తున్న జాగృతి నాయకులు

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను జాగృతి ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్యే తనయుడు నలమోతు సిద్ధార్థ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జరిగిన జాగృతి నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ వాటి విశిష్టతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం సిద్ధార్థను జాగృతి నాయకులు సన్మానించారు. సమావేశంలో జాగృతి రాష్ట్ర నాయకుడు విక్రాంత్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు గుమ్మడివెల్లి వేణు, ఇస్మాయిల్, జయ, రజిత తదితరులు ఉన్నారు.

సమాచార వికాస సమితి నియోజకవర్గ అధ్యక్షుడిగా సతీష్‌కుమార్


సతీష్‌కుమార్‌కు నియామకపత్రం అందజేస్తున్న క్రాంతికుమార్

మిర్యాలగూడ అర్బన్ : సమాచార వికాస సమితి నియోజకవర్గ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మహేశ్వరం సతీష్‌కుమార్‌ను నియమిస్తున్నట్లు ఆ సమితి జిల్లా అధ్యక్షుడు కన్నెకంటి క్రాంతికుమార్ తెలిపారు. ఆదివారం స్థానికంగా జరిగిన సమితి జిల్లా నాయకుల సమావేశంలో సమితి నియోజకవర్గ అధ్యక్షుడిగా సతీష్‌కుమార్‌ను నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆకారపు నర్సింహాచారి, సమితి సభ్యులు పాల్గొన్నారు.


డ్రోన్ కెమెరాతో పరిసరాలను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

డ్రోన్ కెమెరాలతో నిఘా పటిష్టం : డీఎస్పీ

మిర్యాలగూడ రూరల్ : డ్రోన్ కెమెరాలతో పట్టణ, పరిసర ప్రాంతాలలో నిఘా పటిష్టం చేశామని మిర్యాలగూడ డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రాత్రి టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వీధులను డ్రోన్ కెమెరాతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూయర్ వేడుకలలో పోలీస్ ఆంక్షలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైన ఉపేక్షించేది లేదన్నారు. పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

గత అనుభవాలు భవితకు పునాది కావాలి

• ట్రాఫిక్ ఎస్ఐ సర్దార్‌నాయక్

మిర్యాలగూడ రూరల్ : గత అనుభవాలు భవితకు పునాది కావాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ సర్దార్‌నాయక్, టీఆర్‌ఎస్ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఫిట్‌నెస్ జిమ్‌లో న్యూయర్ వేడుకలను కేక్ కట్ చేశారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాలను ఏర్పరుచుకొని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, దుర్గాప్రసాద్, లోహిత్, శేఖర్, అశోక్, శ్రీధర్, శివ, సందీప్, షఫీ, వెంకట్, గిరి, లక్ష్మీనర్సింహ పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సర్దార్‌నాయక్, యాదగిరిరెడ్డి

తాగునీటి వృథాపై పట్టింపేది?


పైపులైన్ వద్ద లీకేజీ

దామరచర్ల మండలంలోని విష్ణుపురం రైల్వేస్టేషన్‌కు తాగునీటిని అందించే పైపులైన్ లీకేజీల మయంగా మారింది. దామరచర్ల శివారు నుంచి బోరుతో స్టేషన్‌కు పైపులైన్ ద్వారా నీటిని అందించే పైపులైన్ మూడు చోట్ల లీకేజీలు అయ్యి నీరు వృథాగా పోతుంది. రోడ్డు వెంట మురికి కూపంగా మారి నీరు కలుషితమవుతున్నది. లీకేజీ అవుతున్న అధికారులు పట్టించుకున్న పాపానపోలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపుచ్చుతున్నారనీ వాపోతున్నారు. – దామరచర్ల

సీపీఎస్ ఉద్యోగులకు పెన్షన్ అందజేయాలి

• పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు భిక్షంగౌడ్

అడవిదేవులపల్లి (దామరచర్ల) : అకాల మరణం చెందిన సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు కారుణ్య నియామాకాలు అయ్యేంతవరకైనా పెన్షన్ ఇవ్వాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ డిమాండ్ చేశారు. కారు ప్రమాదంలో మరణించిన వెంపటి శ్రీరాం రమేష్ కుటుంబాన్ని అడవిదేవులపల్లిలో ఆదివారం పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తక్షణ సహాయం కింద రూ.20వేలు చింతపల్లి ఎంఈఓ గుర్వారావుతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఎంఈఓ చాంప్లానాయక్, సుధీర్, అంబిటి శ్రీను, కోటయ్య, సుధీర్, కిషోర్, కాశీయాదవ్, వెంకట్రామ్, భూపాల్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.


రమేష్ కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

నయా సాల్.. నయా జోష్..



స్వీట్ షాపులో జనసందోహం



విద్యుదీపాలతో వెలిగిపోతున్న షాప్

- **అంబరాన్నంటిన 'నూతన' వేడుకలు**
- **కాలనీలు, అపార్టుమెంట్లలో ప్రత్యేక ఈవెంట్లు**
- **రెస్టారెంట్లు, బేకరిల్లో ఆకర్షణీయమైన ఆఫర్లు**
- **ఆకట్టుకున్న రంగవల్లులు.. విద్యుత్ దీపాల అలంకరణలు**
- **ఆనందోత్సాహాల మధ్య యువత సంబురాలు**

నల్లగొండ, నమస్తే తెలంగాణ: నూతనం అనే పదం లోనే ఓ జోష్ ఉంది. ఈ జోష్‌కు మరింత ఉత్సాహన్ని జోడిస్తూ జిల్లా ప్రజలు కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. యువత, కుటుంబసభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు సైతం సరి'కొత్త'ఆఫర్లతో వేడుకల ఆనందానికి అదనపు హంగులు జోడించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి 'నూతన' రుచులను పంచారు. పోలీసుల ఆంక్షల నేపథ్యంలో ప్రధాన కూడళ్లలో వేడుకలు నిర్వహించకపోయినా.. కాలనీలు, అపార్టుమెంట్లు, వీధుల్లో యువతంగా ఉత్సహంగా చిందేశారు.

ఆకట్టుకునేలా అలంకరణ..

నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు సంతోషంగా స్వాగతం పలికారు. కొత్త ఏడాది కొత్త రోజు ప్రతి ఒక్కరిలో ఓ నూతనోత్తేజాన్ని నింపగా డిసెంబర్ 31 వీకెండ్..మంతెండ్..ఇయరెండ్‌గా మరో తియ్యని అనుభూతిని మిగిల్చింది. న్యూయర్‌కు ప్రజల స్వాగతం ఓ వైపు ఉండగా వ్యాపారులు ఆ ప్రజలను ఆకర్షించేందుకు అనేక రకాలైన ఆఫర్లతో స్వాగతం పలుకుతున్నారు. ప్రధానంగా ఫ్యామిలీలు, యువతను దృష్టిలో పెట్టుకుని రెస్టారెంట్లు, బేకరీలను అందంగా ముస్తాబు చేసి ఔరా అనిపించేలా ఏర్పాట్లను చేపట్టారు.

విద్యుత్ కాంతుల జిగేల్..జిగేల్

డిసెంబర్ 31అర్ధరాత్రి 12గంటలతో 2017ముగిసిన నేపథ్యంలో 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు జిల్లా కేంద్రంతోపాటు అన్ని పట్టణాల్లో జిగేల్..జిగేల్‌గా వెలుగులతో నింపారు. వ్యాపారులు రెస్టారెంట్లు, బేకరీల ఎదుట టెంట్లు వేసుకుని చుట్టూ రంగురంగుల విద్యుత్‌దీపాలను ఏర్పాటు చేసి వినియోగదారులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. కాలనీలతోపాటు అపార్టుమెంట్లలోనూ వారు వీరికి ఏమాత్రం తీసిపోకుండా విద్యుత్ దీపాలతో అలంకరించి నూతన సంవత్సర వేడుకలను తమదైన శైలిలో జరుపుకున్నారు.

ఓ వైపు ముగ్గులు.. మరోవైపు ఈవెంట్లు...

కాలనీలు, అపార్టుమెంట్లలో స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య యువతులు ఇంటి గుమ్మం ఎదుట ముగ్గులు వేసి అలంకరించి 'కొత్త' అందాన్ని అద్దగా.. న్యూఇయర్ ఈవెంట్లలో భాగంగా పిల్లల నృత్యాలు, ఆటలు, పాటలు అదరహో అనిపించాయి. కాలనీలు, అపార్టుమెంట్లలో సామూహికంగా, కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను అంబరాన్నంటించారు.

రెస్టారెంట్లు, బేకరీల్లో ఆఫర్ల మేళా...

న్యూఇయర్ వేడుకలకు వ్యాపారులు అద్భుతమైన ఆఫర్లు వినియోగదారుల ముందుంచారు. ప్రధానంగా రెస్టారెంట్లలో చికెన్, మటన్, ఫిష్, వెజ్ బిర్యానీలు జంబో, ఫ్యామిలీ ప్యాక్‌లతో ఫ్యామిలీప్యాక్, సింగిల్‌ప్యాక్‌లకు అర లీటర్ నుంచి 2 లీటర్ల వరకు కూల్‌డ్రింక్‌ను, నాన్‌వెజ్ కర్రీని, రోటీల్లో ఏదో ఒకదాన్ని ఉచితంగా అందజేశారు. బేకరీల్లో అర కేజీ కేక్‌కు మరో అర కేజీ ఐస్‌క్రీమ్ లేదంటే అర లీటర్ కూల్‌డ్రింక్, కేజీ కేక్‌కు కేజీ ఐస్‌క్రీమ్ లేదంటే లీటర్ కూల్‌డ్రింక్‌ను ఉచితంగా అందజేశారు.



రంగులు కొనుగోలు చేస్తున్న యువత



స్వీట్‌షాపు వద్ద రద్దీ

క్రీడలతో మానసికోల్లాసం

ఎస్పీ శ్రీనివాసరావు



బ్యాటింగ్ చేస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

శివాజీనగర్: క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందనీ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. ఆదివా రం స్థానిక మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్‌ల పోలీసులు, ఏఆ ర్, డీపీఓ మొత్తం ఐదు టీంలు కలిసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో ఎస్పీ పాల్గొని సరదాగా కాసే పు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడి ఎదుర్కొంటున్న వారికి క్రీడల్లో పాల్గొనడం వల్ల ఒత్తిడి అధిగమించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఫ్రెండ్లీ మ్యాచ్‌ల వల్ల ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏ.ఎస్పీ పద్మనాభరెడ్డి, నల్లగొండ డీఎస్పీ సధాకర్, ట్రాఫిక్ సీఐ ఆదిరెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా, శిశు సంక్షేమ శాఖ


ఉద్యోగుల సంఘం ఎన్నిక



కమిటీతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న టీఎన్‌జీవోస్ నాయకులు

నీలగిరి: మహిళా శిశుసంక్షేమ శాఖ ఉద్యోగుల అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం టీఎన్‌జీవోస్ భవన్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పర్వేజ్ వసీం, కార్యదర్శిగా నరేష్, ఉపాధ్యక్షుడిగా ఎం.డి. జావెద్‌ఖాన్, సహాయకార్యదర్శిగా టి.రాధ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి.శ్రీరాములు, కోశాధికారిగా ఎన్.సునీత, ప్రచారకార్యదర్శిగా పి.సైదులు, కార్యవర్గ సభ్యులుగా మహిళావిభాగంలో పద్మ, పురుషుల విభాగంలో శంకర్‌తో పాటు నామినేట్ సభ్యులుగా కె.సాయిగీత, బి.శంకర్, పద్మలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులతో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఏడుదొడ్ల వెంకటరెడ్డి, ఎన్నికల అధికారి ఎం. శ్రావణ్‌కుమార్ ప్రమా ణ స్వీకారం చేయించగా అడ్‌హక్ కమిటీ చైర్మన్ జి.పున్నారెడ్డి, సభ్యులు ఎం.వి. రమణకుమార్, విజయ్‌కుమార్, ఎం.ఎ భాసిత్, కె.యాదగిరి, డీఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ కళ లో మిర్యాలగూడ వాసి ప్రతిభ



చక్రి తయారు చేసిన అతిచిన్న క్యాలెండర్

మిర్యాలగూడ రూరల్ : పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన సూక్ష్మ కళాకారుడు పోలోజు నర్సింహాచారి(చక్రి) మరోసారి తన సత్తా చాటుకున్నాడు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని 6.5 మిల్లీమీటర్ల వెడల్పు, 7.5 ఎత్తుతో 2018 క్యాలెండర్‌ను తయారు చేశాడు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన చక్రి మొదటి సూక్ష్మకళలో రాణిస్తున్నాడు. పెన్సిల్ కొనతో భారతదేశపటంతోపాటు ఇతర సూక్ష్మ వస్తువులను రూపొందించి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాడు. తాజాగా అతిచిన్న క్యాలెండర్‌ను రూపొందించి 2018 సంవత్సరానికి తనదైన శైలిలో స్వాగతం పలికాడు.

అధికారులు నూతనోత్సాహంతో పని చేయాలి

కేక్ కట్ చేసిన కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నీలగిరి: అధికారులు నూతనోత్సాహంతో పని చేయాలని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎస్పీ శ్రీనివాసరావు, జేసీ నారాయణరెడ్డిలతో కలిసి కేక్‌కట్ చేసి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనోత్తేజంతో అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకందేలా, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా ప్రజలకు, ఉద్యోల గులకు కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటాచారి, డీఆర్ఓ భీమ్యానాయక్, జడ్పీ సీఈఓ హనుమానాయక్, డీఎస్ఓ ఉదయకుమార్, గిరిజన సంక్షేమ అధికారి నరోత్తంరెడ్డి, వెంకటేశ్వర్లు, శాంతారామ్ పాల్గొన్నారు.



కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ పక్కన జేసీ నారాయణరెడ్డి, ఎస్పీ శ్రీనివాస్‌రావు, అధికారులు













January						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

February						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28			

March						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

July						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

August						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	

September						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29
30						

April						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30					

May						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
		1	2	3	4	5
నీలగిరి: శిశుగృహంలో ఆశ్రయం పొందుతున్న శిశువుల ఆరోగ్యం పట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. ఆదివారం శిశుగృహను సందర్శించిన ఆయన మాట్లాడుతూ జిల్లాలో మన ఇంటిలక్ష్మి అనే కార్యక్రమం ద్వారా ఐసీడీఎస్, పోలీస్, రెవెన్యూ యంత్రాంగం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అవగాహన కార్యక్ర మం నిర్వహించడం వల్ల చిన్నారుల అమ్మకాలు తగ్గిపోయాయన్నారు. శిశువులను వద్దనుకునే వారు నేరుగా శిశుగృహకు వచ్చి 1 లేదా 2,3 రోజుల పిల్లలను అప్పగించి వెళ్తున్నారన్నారు. దీనివల్ల వారి ఆరోగ్య పరిస్థితి తెలియక వారిలో రోగ నిరోధక శక్తి తగ్గి అనారోగ్య భారిన పడుతున్నారన్నారు. వారిని కాపాడేందుకు అనేక జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ నష్టం జరుగుతుందని తెలిపారు. శిశు గృహలో ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్త పరుస్తు స్టాఫ్‌ను పెంచి ఉష్ణోగ్రతలను అందించినప్పటికీ కూడా పిల్లలు చనిపోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో పిల్లల సంరక్షణపై తల్లులకు గర్భిణీగా ఉన్నప్పుడే శిక్షణ నిచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శిశు గృహకు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందిని కూడా నియమించి వైద్య శ్రీసాయం తీసుకోవడం జరుగుతుందన్నారు. వీరు గాకుండా నీలగిరి ఐఎంఏ బ్రాంచి నుంచి ప్రైవేటు డాక్టర్లు కూడా వలంటరీగా సేవ చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. రెండు రోజుల్లో వీరి సేవలు కూడా మరింత అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. రోగ నిరోధక శక్తి, ఆరోగ్యం సక్రమంగా లేకపోవడం వల్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిస్థితుల కనుగుణంగా మార్పులు చేయడం జరుగుతుందన్నారు. అస్వస్తతతకు గురైన చిన్నారులను హైదరాబాద్ కార్పొరేట్ దవాఖా నలో వైద్యం చేయిస్తున్నామన్నారు. చిన్నారుల మరణాలపై జాయింట్ కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కమిటీ విచారణ చేయడం జరిగిందని నివేదిక ఆధారం గా చర్యలు తీసుకుంటామన్నారు. టెట్రాపాల్ వినియో గం వల్ల లాభనష్టాలపై ప్రభుత్వం విచారించడం తర్వాత తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమం లో శిశు సంక్షేమశాఖ రీజనల్ ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి పీడీ పుష్పలత, సీడీపీఓ కృష్ణవేణి, డీసీపీఓ లక్ష్మి, డీసీఎస్‌హెచ్ నర్సింగరావు, డాక్టర్లు యాదయ్య, చందు, తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌కు పర్యాటకుల సందడి



లాంచీలోంచి దిగివస్తున్న పర్యాటకులు



లాంచీ స్టేషన్‌లో పర్యాటకుల సందడి

నాగార్జునసాగర్: ఆదివారం సెలవుదినం, సంవత్సర చివరిరోజు కావడంతో నాగార్జునసాగర్‌ను పర్యాటకులు, విద్యార్థులు, ప్రముఖులు అధికసంఖ్యలో సందర్శించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో, రాష్ట్ర నలుమూలల నుంచి పాఠశాల విద్యార్థులు నాగార్జునసాగర్ పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. నాగార్జునకొండకు లాంచీలో వెళ్లుటకు ఉత్సాహం కనబర్చారు. లాంచీలో ప్రయాణం ఆహ్లాదంగా వుందని, బుద్ధునికి సంబంధించిన మాన్యుమెంట్సుతో పాటు మ్యూజియం చూడడం, చారిత్రక విశేషాలను తెలుసుకోవడం బాగున్నదని పర్యాటకులు తెలిపారు. లాంచీస్టేషన్ వద్ద సెల్ఫీలు, ఫొటో లు దిగుతూ పర్యాటకులు సందడి చేశారు. పర్యాటకులు అధికసంఖ్యలో రావడంతో రెండే లాంచీలు వుండడంతో చాలామంది పర్యాటకులకు నాగార్జునకొండకు వెళ్లలేకపోయారు. టూరిజం నాగార్జునకొండకు 4 టిప్పులు లాంచీలను నడపడంతో 1,00,000 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. పర్యాటకులతో లాంచీస్టేషన్ ప్రాంతం, బుద్ధవనం, హోటళ్లు కిటకిటలాడాయి. లాంచీస్టేషన్ ప్రారంభిం చి దాదాపు రెండేళ్లు కావోస్తున్న సరైన వసతులు లేకపోవడంతో పర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. షెల్టర్ లేకపోవడం వల్ల ఎండలోనే పర్యాటకులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. ఇకనైన కనీస వసతులు కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు.

రేపు వెయిట్ లిఫ్టింగ్ ఉమ్మడి జిల్లా క్రీడాకారుల ఎంపిక

శివాజీనగర్: స్థానిక ఇండోర్ స్టేడియంలో ఈనెల 2న నాలుగో రాష్ట్రస్థాయి జూనియర్, సబ్ జూనియర్(బాల,బాలికల) వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌కు ఉమ్మడి జిల్లా క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గసభ్యులు జానీపాష, అబ్దుల్ రహమాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారలు ఈనెల 6 నుంచి గోదావరిఖనిలో జరిగే నాలుగో రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, రెండు పాస్‌ఫొటోలతో హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు 8688812519, 8106172607 నెంబర్లలో సంప్రదించాలని వారు సూచించారు.

తైక్వాండోలో జిల్లా క్రీడాకారులు రాణించాలి



తైక్వాండో పోటీలను ప్రారంభిస్తున్న గోలి అమరేందర్‌రెడ్డి

నల్లగొండ విద్యావిభాగం: తైక్వాండోలో జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని పెంచాలని జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు గోలి అమరేందర్‌రెడ్డి అన్నారు. తైక్వాండో అసోసియేషన్ అధ్వర్యంలో పట్టణంలోని స్థానిక న్యూస్ స్కూల్‌లో అదివారం నిర్వహించిన 2వ నల్లగొండ డివిజన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. తైక్వాండో అసోసియేషన్ తైక్వాండో క్రీడాను అభివృద్ధిపరచడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. జిల్లాలోని క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించడం జిల్లాకే గర్వకరమణమన్నారు. అనంతరం ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తైక్వాండో ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నబత్తుల యాకస్వామి, వేణుమాధవ్, గంట్ల అనంతరెడ్డి, తిరుమల్‌రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్ నాగిళ్ల రమేష్, సురేష్, అనిల్, విజయ్ వాసు, ముఖేష్, చరణ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో కిష్టాపురం

•రూ. కోట్లతో మౌలిక వసతుల కల్పన •గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ •హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మునుగోడు : దేశాభివృద్ధికి పల్లె సీమలే పట్టుగొమ్మలని, అన్ని రంగాల్లో గ్రామాలు అభివృద్ధి సాధించి గ్రామస్వ రాజ్యం సాకారం కావాలని జాతిపిత మహాత్మాగాంధీ కల లుగన్నారు... కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ పల్లె లు నిర్లక్ష్యానికి గురయ్యాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ మహాత్ముడి కలలను సాకారం చేసే పనిని టీఆర్‌ఎస్ ప్రభుత్వం భుజాన వేసుకుంది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. గతంలో అభివృద్ధికి నోచని మండలంలోని ఇప్పర్తి, కిష్టాపురం గ్రామాలు సైతం అభివృద్ధి పథంలోకి వెళ్తుండటమే ఇందుకు నిదర్శనం.

కిష్టాపురం గ్రామానికి రూ.3.96కోట్లు

మండలంలోని కిష్టాపురంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 1,792 మంది ఉన్నారు. దాదాపు 446 కుటుంబాలు ఉన్నాయి. ఓటర్లు 1,302 మంది ఉన్నారు. 2014లో టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక ఈ గ్రామం రూపురేఖలు మారాయి. ఇప్పటి వరకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.3.96కోట్లు కేటాయించడం గమనార్హం. అంశాల వారీగా తీసుకుంటే.. సీసీ రోడ్లు రూ.5లక్షలు, కంకర రోడ్డు రూ.5 లక్షలు, ఎస్సీ కాలనీలో వాటర్‌ప్లాంట్ రూ.3లక్షలు, పాఠశాల ప్రహరీకి రూ.2లక్షలు, తాగునీటి పైపులైన్‌కు రూ.7లక్షలు, ఎమ్మెల్యే నిధుల నుంచి డ్రైనేజీకి రూ.10లక్షలు, సీసీ రోడ్లు రూ.17లక్షలు, ఎస్సీ కమ్యూనిటిహాల్‌కు రూ.7.5లక్షలు, బోరుకు రూ.1.5లక్షలు, ఎంపీ నిధుల నుంచి బీసీ కమిటిహాల్ రూ.6లక్షలు, సీసీ రోడ్లకు రూ.5లక్షలు, శ్మశాన వాటికకు రూ.12లక్షలు, కిష్టాపురం పెద్దచెరువుకు రూ.1.70 కోట్లు, వెంకట్‌రెడ్డి చెరువుకు రూ.30లక్షలు, పేరెపల్లి కాలువ నుంచి వెంకట్‌రెడ్డి చెరువుకు వచ్చే కాలువ పునరుద్ధరణకు రూ.15లక్షలు, 10 మంది దళిత లబ్ధిదారులకు (ఒక్కొక్కరికి మూడెకరాలు) రూ.కోటితో 30 ఎకరాల భూమి కొనుగోలు చేసి పట్టాలు పంపిణీ చేశారు.



కిష్టాపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి (ఫైల్)

ఇప్పర్తికి రూ.54లక్షలు...

కిష్టాపురం గ్రామానికి ఆనుకొని ఉన్న ఇప్పర్తి గ్రామంలో జనాభా 1,452మంది ఉన్నారు. దాదాపు 388 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఓటర్లు 1,006 మంది ఉన్నారు. ఈ గ్రామాభివృద్ధికి ఇప్పటి వరకు రూ.54లక్షలు కేటాయించారు. గ్రామంలో ఇప్పటికే మౌలిక వసతులు మెరుగయ్యాయి. అంశాల వారీగా తీసుకుంటే.. ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డుకు రూ.10లక్షలు, మిషన్‌కాకతీయ కింద ఊరకుంట చెరువుకు రూ.17లక్షలు, ఎర్రకుంట చెరువుకు రూ.27లక్షలు ఖర్చుచేశారు.

ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ...

నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ప్రజలకు సేవ చేసేందుకు అధిక సమయం కేటాయిస్తున్నారు. మారుమూల ఆవాస గ్రామాలను సైతం ఆయన సందర్శించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. తన నియోజకవర్గ అభివృద్ధి నిధులను కేటాయించడంతో పాటు ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తున్నారు. ఇప్పర్తి, కిష్టాపురం గ్రామాలకు ప్రస్తుతం కేటాయించిన నిధులకు తోడు ఒక్కో గ్రామానికి రూ.25లక్షలు కేటాయించాలని ఎమ్మెల్యే నిర్ణయించారు. ఆదిశగాముందుకు సాగుతున్నారు.

టీఆర్‌ఎస్‌కే పట్టం...



గ్రామాలు గత ప్ర భుత్వాల పాలనలో అభివృద్ధికి నోచలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయి. రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు టీఆర్‌ఎస్‌కే పట్టం కడతారు.

– భవనం శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు

కిష్టాపురం గ్రామాభివృద్ధికి అధిక నిధులు



ఇప్పటికే కిష్టాపురం గ్రామాభివృద్ధికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించింది. ఈ ప్రాంత వాసుల కష్టాలు ఏమిటో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి తెలుసు. అందుకే అధికారంలోకి రాగానే గ్రామాల అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం.

– ఆకుల వెంకన్న, సర్పంచ్, కిష్టాపురం

టీఆర్‌ఎస్ బలోపేతం కోసం పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

నాంపల్లి : టీఆర్‌ఎస్ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్‌డబ్ల్యూ లింగోటంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వెనుకబడిన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అనంతరం పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు టీఆర్‌ఎస్‌లో చేరారు. సమావేశంలో ఎంపీపీ దండిగ నాగమణివెంకటయ్య, వడ్డెపల్లి ఎంపీటీసీ పాలగోని కళమ్మ, సర్పంచ్ వెంకటయ్య, సీహెచ్ గిరిబాబు, నర్సింహ, శ్రీనివాస్, పాండు, వెంకటయ్య, కురుపాటి సుదర్శన్, గోపిరాములు, దేవేందర్, నర్సింహ పాల్గొన్నారు.

రాధాకృష్ణకు ఆర్థిక సాయం... అనారోగ్యంతో బాధ పడుతున్న విలేకరి పిల్లలమర్రి రాధాకృష్ణను టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు ఆదివారం పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

'ఎంపీటీసీ'కి కాంగ్రెస్ అభ్యర్థి గోపాల్ నామినేషన్



నామినేషన్ పత్రం అందజేస్తున్న గోపాల్, నాయకులు

మునుగోడు : మండల పరిధిలోని కిష్టాపురం ఎంపీటీసీ ఉపఎన్నికకు నామినేషన్లు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి మునుకుంట్ల గోపాల్‌గౌడ్ ఆదివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్‌కు నామినేషన్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నారబోయిన రవి, బూడిద లింగయ్యయాదవ్, జడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, ఎంపీటీసీ పందుల భాస్కర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జాల వెంకన్నయాదవ్, మాజీ ఎంపీపీ పోలగోని సత్తయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, సాగర్ల లింగస్వామి, దోటి నారాయణ పాల్గొన్నారు.

సమావేశాలకు సమాచారమివ్వాలి: నరేందర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్‌రావు

నాంపల్లి : నిరంతరం పార్టీకోసం పని చేస్తున్న కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించడం సబబుకాదని టీఆర్‌ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నాగులవంచ నరేందర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశం నిర్వహించే నాయకులు పార్టీ నాయకులను, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో నాయిని శేఖర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజు, పూల చక్రధర్, కుంభం శ్రీధర్‌రెడ్డి, తోట రఘునందన్, గాదెపాక రమేష్, కామిశెట్టి పాండు, చాంద్, పరమేష్, సర్దార్, కస్తూరి యాదయ్య, శేఖర్, కర్నె యాదయ్య, భిక్షం పాల్గొన్నారు.

జీఎల్‌ఆర్ ట్యాంకు పరిశీలన

మర్రిగూడ : మండలంలోని సరంపేట గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కోసం ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ రూ.2లక్షల 60వేలు మంజూరు చేశారు. ఈ నిధుల నుంచి ఆగ్రామంలో రెండు జీఎల్‌ఆర్ ట్యాంకు నిర్మించారు. ఈ ట్యాంకును ఆదివారం ఆగ్రామ సర్పంచ్ కె.రాజునాయక్ పరిశీలించి మాట్లాడారు. నిధులు మంజూరు చేసినం దుకు గాను ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా వెంకన్న



శాలిగౌరారం : మండల పరిధిలోని ఇటుకులపహాడ్ గ్రామంలో ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంచం వెంకన్న, ఉపాధ్యక్షుడిగా అంబటి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బయ్య మురళి, సహాయ కార్యదర్శిగా దండెంపెల్లి శ్రీనివాస్, కోశాధికారిగా ఇన్నారెడ్డితో పాటు మరో 5గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : టీఆర్‌ఎస్వీ

శాలిగౌరారం : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని టీఆర్‌ఎస్వీ మండల ఉపాధ్యక్షుడు మహేశ్వరం వెంకన్న కోరారు. ఆధివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా తెలంగాణ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ తన దైన శైలిలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలోకి నడిపిస్తున్నారని అన్నారు. సమావేశంలో వెంకన్న, కిరణ్, మోష, సాయి ఉన్నారు.



బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్

బీసీలకే అసెంబ్లీ టికెట్ కేటాయించాలి : వెంకటేష్

మునుగోడు : జిల్లాలోని నల్లగొండ, మునుగోడు నియోజకవర్గాల్లో బీసీ సామాజిక వర్గానికే అసెంబ్లీ స్థానాల టికెట్ కేటాయించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ అన్నిపార్టీల నాయకులను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రాంతంలో కనీసం బీసీలకు సరైన గౌరవం ఇవ్వకుండా ఆదిపత్య పోరుతో బీసీలను అణగదొక్కుతున్నారని విమర్శించారు. సమైక్యాంధ్ర పాలనలో బీసీలు నష్టపోయారన్నారు. తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీలకు కొన్ని అసెంబ్లీ స్థానాలను కేటాయించి బీసీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమావేశంలో పొలిటికల్ జేఏసీ చైర్మన్ తోట నర్సింహాచారి, బీసీ సంఘం నాయకులు మాదగోని నరేందర్‌గౌడ్, రేవెల్లి అంజయ్య, ముప్పవరపు ప్రవీణ్, నరేష్, మధు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న సర్పంచ్ సురేందర్‌రెడ్డి

మర్రిగూడ : సీఎం సహాయనిధి పేదలకు వరమని రైతు సమన్వయ సంఘం మండల కన్వీనర్ ఖుదాభక్షిపల్లి గ్రామ సర్పంచ్ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖుదాభక్షిపల్లికి చెందిన బట్టు ముత్తయ్యకు రూ.31వేలు, ఇడం లావణ్యకు రూ.18వేల చెక్కులను గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పస్నూరి ప్రదీప్‌రెడ్డి, కారింగు నర్సింహ, మాతంగి నవీన్ పాల్గొన్నారు.


ముదిరాజ్ గ్రామ కమిటీల ఎన్నిక

నాంపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో ముదిరాజ్ గ్రామ కమిటీలను ఆ సంఘం మండలాధ్యక్షుడు సింగారం గిరి అధ్యక్షతన ఆదివారం ఎన్నుకున్నారు. సుంకిశాల అధ్యక్షుడిగా ఊరటి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా ఊరటి శ్రీను, ముష్టిపల్లి అధ్యక్షుడిగా జింకల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి పుట్ట యాదగిరి, పగిడిపల్లి అధ్యక్షుడిగా మోర శ్రీను, ప్రధాన కార్యదర్శి జింకల లక్ష్మయ్య ఎన్నికయ్యారు. సమావేశంలో పూల వెంకటయ్య, మేకల యాదగిరి, చామనబోయిన ఈశ్వరయ్య, జింకల నరేష్, పోల్‌దాసు మల్లేష్ పాల్గొన్నారు.

3 నుంచి ఇంటింటికి బీఎస్పీ : పాండురంగం

నాంపల్లి : బహుజన తెలంగాణ సాధన కోసం బీఎస్పీ ఆధ్వర్యంలో ఇంటింటికి బీఎస్పీని ఈ నెల 3నుంచి 15వరకు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండలాధ్యక్షుడు ఆకారం పాండురంగం ప్రజాసింగం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బహుజనులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి



ఇరుముడి పూజలో అయ్యప్ప మాలధారులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని శివాలయంలో ఆదివారం శ్రీ అయ్యప్పస్వాము లు ఇరుముడి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం మాలధారులు శబరికి బయల్దేరారు. కార్యక్రమంలో గురుస్వాములు నల్ల యాదయ్య, సిలివేరు శ్రీను, బండి కిశోర్, పగడాల శ్రీను, రమేష్ ఉన్నారు.

నకిరేకల్

ntnews.com ntnalgonda.com

ఆత్మరక్షణకు కరాటే ఉపయోగకరం

నకిరేకల్ : కరాటే ఆత్మరక్షణకు, ఆరోగ్యానికి దోహదపడుతుందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాళ పాపిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఏవీఎం పాఠశాలలో ఆదివారం జరిగిన బెల్ట్ ఎగ్జామ్ పోటీల సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, నాగరాజు, నర్సింహాచారి ఆధ్వర్యంలో జరిగిన పరీక్షల్లో చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ అంతటి సోములు, సయ్యద్, నాగార్జున, రామకృష్ణ, రామలింగం, విజయ్‌కుమార్, కృష్ణ, విష్ణు, యల్లయ్య, సాయితేజ, లక్ష్మీ ప్రసన్న, అలియా, ఆసిఫ్, భవాని, చెన్నకేశవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆరోగ్య కార్డులివ్వాలి : బీజేపీ

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : ప్రభుత్వం రైతులకు ఆరోగ్య కార్డులను ఇవ్వాలని బీజేపీ మండలాధ్యక్షుడు ముడుసు భిక్షపతి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

● ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

నార్కట్‌పల్లి : మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నూతన సంవత్సరంలో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందిస్తామని తెలిపారు. 24గంటల విద్యు త్‌ను సరఫరా చేస్తున్నందున ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలో కవులకు గౌరవం


కవి యాదయ్య దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ, నాయకులు

నార్కట్‌పల్లి : తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ కవులకు సముచిత గౌరవం దక్కిందని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలో సన్మానం పొందిన బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన కవి, గాయకుడు విశ్వనాథుల యాదయ్యను ఆదివారం విశ్వకర్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పుల్లెంల పద్మ ముత్తయ్య, జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్యయాదవ్, సర్పంచ్ పుల్లెంల అచ్చాలుగౌడ్, సామ కొండల్‌రెడ్డి, కృష్ణమాచారి, నర్సింహ, పుష్పగిరి, చొల్లేటి శ్రీనివాసాచారి, గడగోజు సత్యనారాయణ, గుంటోజు రమేష్‌చారి, వెంకటాచారి, దాసోజు శ్రీరాములు, అందోజు నర్సింహాచారి, వడ్డె భూపాల్, బత్తుల ఊషయ్య పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

నార్కట్‌పల్లి : మండల కేంద్రలో ఉన్న చర్చిలో ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఆదివారం క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీసీటీ జిల్లా అధ్యక్షుడు మర్రి రాజు మాట్లాడుతూ బంగారు తెలంగాణ, స్వచ్ఛ భారత్ అభ్యున్నతికై జనవరి 5న సికింద్రాబాద్‌లో జరిగే ప్రార్థనకు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జయరాజ్, పొన్నం ప్రభాకర్, మనిషె, పాల్, స్టీఫెన్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కమిటీ వేయాలని వినతి

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ వేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములును కలిసి వినతిపత్రం అంజేసినట్లు మాల యువ సేన రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు అట్రాసిటీ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ముడుసు భిక్షపతి, కిరణ్, శివశంకర్, నాగరాజు, శంకర్, సైదులు, నర్సింహ, జయంత్, రవి ఉన్నారు.


ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు అడ్డుకట్ట

● కొనే రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు ● డీలర్లకు చేరిన పీఓఎస్ యంత్రాలు ● వాటి ద్వారానే లావాదేవీలు జరపాలని ప్రభుత్వ ఆదేశాలు

నార్కట్‌పల్లి : రైతులకు ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు తావివ్వకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టింది. సబ్సిడీ ఎరువులను పకడ్బందీగా అందజేసేందుకు సిద్ధమైంది. డీలర్లు, ఎరువుల కంపెనీల యాజమాన్యాలు ఎలాంటి అవకతవకలకు, అక్రమాలకు పాల్పడకుండా పీఓఎస్ యంత్రాలను అమలులోకి తెచ్చింది. వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే యంత్రాలను ఎరువుల వ్యాపారలకు అందజేశారు. ఎరువులు కొనుగోలు చేసే ప్రతీ రైతు ఆధార్ నెంబర్‌తో పాటు ఇతర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. దీంతో ఆవినీతి, అక్రమాలకు తావివ్వకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎరువుల అమ్మకాలలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేయడానికి ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎరువుల అమ్మే ప్రతీ దూకాణంలో పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) మిషన్లు అందజేశారు. మండలంలో 8 మంది డీలర్లు ఉండగా ఆరుగురు డీలర్లకు పీఓఎస్ మిషన్లను అందజేశారు. అంతేగాకుండా ఈ మిషన్ల ద్వారా ఎరువుల అమ్మకాలు జరిపే విధానంపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. జనవరి 1 నుంచి మొత్తం లావాదేవీలన్నీ పీఓఎస్ మిషన్ల ద్వారానే జరిపేలా స్థానిక డీలర్లుకు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మిషన్ల ద్వారా ఫర్టిలైజర్ మానిటరింగ్ సిస్టంతో ఎరువులు కొనుగోలు చేసే రైతు వివరాలు, ఆధార్ నెంబరు నమోదు చేయడం, ఎరువుల పంపిణీకి సంబంధించిన లెక్కలపై వ్యవసాయ శాఖ గతంలో కంపెనీలపై ఆధారపడాల్సి ఉండేది. పీఓఎస్ మిషన్లు అందుబాటులోకి వస్తే కంపెనీ ఏ రైతులకు ఎంత మొత్తంలో ఎరువులు ఇచ్చారనేది తెలుస్తుంది. డీలర్ వద్ద ఎంత నిల్వ ఉంది, ఎంతమేరకు విక్రయించారు అనే సమాచారం డీలర్లతో సంబంధం లేకుండా వ్యవసాయ శాఖ ద్వారానే తెలుసుకునే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం డీలర్లకు ఇచ్చిన యంత్రాలతో సదరు డీలర్‌కు సంబంధించిన కోడ్ ఉంటుంది. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సందర్భంలో రైతు ఆధార్ నెంబరుతో పాటు వేలిముద్ర సేకరించాల్సి ఉంటుంది. ఈ సమాచారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన సెంటర్ సర్వర్‌కు నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు కనిపిస్తుంది. దీంతో డీలర్లు రైతులకు ఎన్ని ఎరువులు అమ్మినా, ఆ వివరాలు రోజూ తెలుసుకునే అవకాశం ఉంది.


రైతు వేలిముద్ర తీసుకుంటున్న ఎరువుల దుకాణం యజమాని


నేటినుంచి యంత్రాల ద్వారా ఎరువుల అమ్మకం



జనవరి ఒకటి నుంచి పీఓఎస్ యంత్రాల ద్వారానే ఎరువుల విక్రయాలు జరుపాలి. స్థానిక డీలర్లకు మిషన్‌పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాం. పీఓఎస్ మిషన్ ద్వారా గాకుండా స్వతహాగా విక్రయిస్తే డీలర్ల లైసెన్స్‌ను రద్దు చేస్తాం. ఆధార్ నెంబరు, చేతి వేలిముద్రతో ఎరువులను విక్రయిస్తే ప్రభుత్వ రాయితీ పొందవచ్చు.

– వై.గిరిప్రసాద్, వ్యవసాయ అధికారి

ప్రభుత్వ ఆలోచన బాగుంది..



ఎరువుల విక్రయానికి ప్రభుత్వం పీఓఎస్ మిషన్ల సిస్టం బాగుంది. ఈ విధానంతో ఎరువులు విక్రయం చాలా సులభంగా ఉంటుంది. ఆధార్, వేలిముద్ర సేకరణతో ఏ రైతు ఎన్ని ఎరువులు కొనుగోలు చేశారనే విధానం ఎప్ప టికప్పుడు తెలిసిపోతుంది.

– మర్ల రవీందర్‌రెడ్డి, డీలర్, నార్కట్‌పల్లి

నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే


నకిరేకల్ : పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నకిరేకల్‌లో క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న సాయి ట్రస్టు ప్రతినిధులు

నకిరేకల్ : వివిధ సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం నకిరేకల్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ, శ్రీ షిర్డీ సాయి సంస్థాన్ ట్రస్ట్, రెడ్డి సంక్షేమ సంఘం, పట్టణ పద్మశాలీ సంఘం క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో రెడ్డి సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కందాళ పాపిరెడ్డి, సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చిలుకూరి లక్ష్మీనర్సయ్య, మారం చెన్నకృష్ణారెడ్డి, కందాళ నారాయణరెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ యాట మధుసూదన్‌రెడ్డి, పోతుల రాములు, వనమా వెంకటేశ్వర్లు, తొనుపునూరి రాంబాబు, బాణాల రాంరెడ్డి, పందిరి యాదమ్మ, నోముల గోవిందరాజులు, సామల గౌరయ్య, మూడుదుడ్ల సత్తయ్య, భోనగిరి యాదగిరి, చిలుకూరి సుధాకర్, రాపోలు సుదర్శన్, సిరిపురం శ్రీనివాస్, కోడి మల్లయ్య, గుర్రం గణేష్, మారుపాక నర్సయ్య, లగిశెట్టి సత్యనారాయణ, వంటల ఆనంద్‌బాబు, కప్పల యాదయ్య, చామల నర్సయ్య, సింగరి రామూర్తి, కందుల లాజరస్‌తో పాటు ఆయా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిగా అందని కృష్ణాజలాలు

● పద్మశాలీ, ఇందిరమ్మ కాలనీల ప్రజల అవస్థలు

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : మండల కేంద్రంలోని పద్మశాలీ కాలనీ, ఇందిరమ్మ కాలనీ ప్రజలు నిత్యం మం చినీటి కోసం అవస్థలు పడుతున్నారు. ఆయా కాలనీల్లో నివసిస్తున్న సుమారు 1000 మంది ఏడాది కాలంగా తాగునీటి కోసం అల్లాడుతున్నారు. దీంతో కృష్ణాలాలు రాకపోవడంతో ఫ్లోరిన్ నీరు తాగితే అనారోగ్యం బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. కాలనీల్లోని ట్యాంకుల్లోకి కృష్ణాజలాలు సరఫరా కాకపోవడంతో నీటిని కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. మంచినీరు రావడం లేదని తెలిపినా అధికారులు, ప్రజాప్రతినిధులు పెడచెవిన పెడుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కాలనీలో ఉన్న మూడు చేతిపంపులు కూడా పని చేయక నిరుపయోగంగా ఉన్నాయి. ఆయా కాలనీల్లోని ట్యాంకుల్లోకి నీరు రాకపోవడంతో ఉత్సవ విగ్రహంలా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గ్రామానికి కృష్ణాజలాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.


నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకు

నల్లగొండ
ntnews.com ntnalgonda.com

వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించాలి: రావుల

పానగల్: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈనెల 12వ అన్ని గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలలో, జిల్లా కేంద్రాల్లో యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పెద్దఎత్తున నిర్వహించాలని యువన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు, 39వ వార్డు కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివా రం స్థానిక బండారు గార్డెన్స్‌లో జరిగిన యువజన సంఘాల సమితి నల్లగొండ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. యువజన మార్గదర్శి స్వామి వివేకనంద జయంతి ఉత్సవాలను అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలన్నారు. యువజన సంఘాల ప్రతినిధులు మహిళలకు, యువతకు, విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వివేకనంద జయంతిని పురస్కరించుకుని రక్తదాన్న శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉట్కూరి వెంకట్‌రెడ్డి, ఛత్రపతి శివాజీ క్లబ్ అధ్యక్షుడు బి.గిరిబాబు, యువజన సంఘాల సమితి జిల్లా ఉపాధ్యక్షుడు అన్ని మల్ల పురుషోత్తం, ఆవుల రామన్న యాదవ్, ప్రధానకార్యదర్శి బొజ్జ మహేష్, మాతంగి అమర్, బకరం శ్రీనివాస్, సింగారపు విజ య్, పెరిక వినాయకరాజు, సుంకరబోయిన సత్యనారాయణ ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రావుల శ్రీనివాస్‌రెడ్డి

నూతన సంవత్సరాన్ని ధ్యానంతో ప్రారంభించాలి

శివాజీనగర్: నూతన సంవత్సరాన్ని ధాన్యంతో ప్రారంభించాలని హార్ట్‌ఫుల్ మెడిటేషన్ నల్లగొండ శిక్షకుడు టి.భిక్షం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మానసికి ఒత్తిళ్లను అధిగమించి ప్రశాంతమైన, ఆనంద జీవితము గడపడానికి ధ్యానం దోహదపడుతుందని, విశ్వవ్యాప్తంగా ఉన్న ఆధ్యాత్మికాభిలాషులు నూతన సంవత్సరంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఆచార్యులు కమలేష్, పటేల్ గార్ల నిర్వహణలో ధ్యానంలో ఆన్‌లైన్, ప్రత్యక్ష మాస్టర్ క్లాసులు జనవరి 1,2,3 తేదీల్లో పట్టణంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు 9441339969 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

5న క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనాదినం


సమావేశంలో మాట్లాడుతున్న టీ.ఎస్. యేసురాజు

శివాజీనగర్: హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో ఈనెల 5న క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనా దిన సభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టీ.ఎస్. యేసురాజు తెలిపారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య ప్రసంగీకులుగా గ్రహమ్ గారి కుమార్తె అన్నీగ్రహమ్ లాట్జ్ హాజరువుతున్నట్లు తెలిపారు. సభకు ఉమ్మడి జిల్లా నుంచి సుమారు రెండు లక్షలమందితో తరలివెళ్తున్నట్లు చెప్పారు. సమావేశంలో కొంక శ్యాంసన్, టీ.ఎస్.విలియమ్స్, నాగయ్య, బాబురావు, ఆనంద్ ప్రసా ద్, టెన్నీసన్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలు కావాలి


రక్తదానం చేస్తున్న ఎన్‌బీఆర్ ఫౌండేషన్ సభ్యుడు

మిర్యాలగూడ టౌన్ : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏరియా దవాఖానలో ఏబి-పాజిటీవ్ రక్తం అవసరముండగా ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీక్యాతండాకు చెందిన గర్భిణి మహిళ అయిన ధారావత్ పద్మకు అత్యవసరమున్నట్లు తమకు సమాచారం అందించడంతో తమ ఫౌండేషన్ సభ్యుడు ఎస్‌కే.సోహెల్ వెంటనే స్పందించి ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి వజ్రం, కోటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయం వద్ద భక్తుల కోలాహలం


ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న భక్తులు

కనగల్: దర్వేశిపురం(పర్వతగిరి) రేణుకాఎల్లమ్మ ఆలయం వద్ద ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి సారా, ఒడిబియ్యం పోసి బోనాలు సమర్పించారు. ఆలయం లోపల అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పుట్ట వద్ద మహిళలు పాలు, పండ్లు ఉంచి కొబ్బరికాయలు కోట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరుశురాముడి విగ్రహం వద్ద భక్తులు బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆల య చైర్మన్ పాలకూరి గణేశ్‌గౌడ్, ఈఓ విశ్వనాథశర్మ, అలయ ప్రధానఅర్చకులు మల్లాచారి, శ్రావణకుమారాచార్యులు, సిబ్బంది జినుకుంట్ల చంద్రయ్య, చిలకరాజు లింగయ్య, జినుకుంట్ల నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, యాదగిరి, ఉపేందర్, అంజనేయులు, లింగస్వామి ఉన్నారు.

జగతయ్య గౌడ్ వర్ధంతి


జగతయ్యగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ సైదులుగౌడ్

నల్లగొండ రూరల్: మర్రిగూడకు చెందిన జెర్రిపోతుల జగతయ్య గౌడ్ 9వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మర్రిగూడలో ఉన్న జగతయ్యగౌడ్ విగ్రహానికి తిప్పర్తి జడ్పీటీసీ తండు సైదులు గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగతయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పెరిక కరణ్‌జయరాజ్, జెర్రిపోతుల అశోక్, కౌన్సిలర్ గున్‌రెడ్డి రాధిక యుగేందర్‌రెడ్డి, ఐతగోని జనార్దన్‌గౌడ్ , ఊట్కూరి వెంకట్‌రెడ్డి, లింగయ్య, గురిజ వెంకన్న, సహదేవ్‌లు, బొజ్జ గోపి, మహేష్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

నల్లగొండ విద్యావిభాగం: విద్యారంగాన్ని ప్రభుత్వ బలోపేతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చిలుకరాజురాములు అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో అధ్యక్షుడు ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ విద్య బలోపేతానికి ఫిబ్రవరిలో గ్రామీణ విద్యా సదస్సు నిర్వహించి పాఠశాలలకు విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నూతన పీఆర్సీని వెంటనే అమలు చేయాలన్నారు. సమావేశం లో రాష్ట్ర ప్రధానకార్యదర్శి చావ రవి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎడ్ల సైదులు, శ్రీనివాసాచారి, అరుణ, వెంకటేశం, యాకయ్య, తిరుమలయ్య, సత్యనారాయణ, రామలింగయ్య, వెంకటయ్య, రాజు, సోమయ్య, రవీందర్, అరుణకుమారి పాల్గొన్నారు.


వెంకటరెడ్డిని సన్మానిస్తున్న డ్వాబ్ ప్రధానకార్యదర్శి చొక్కారావు

అంధుల పాఠశాలకు రూ.25వేల విరాళం

నల్లగొండ విద్యావిభాగం: మాడ్గులపల్లి మండలంలోని చెరుకుపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన గొర్రె వెంకటరెడ్డిని ఆదివారం జిల్లాకేంద్రంలోని లక్ష్మీగార్డెన్స్‌లో డ్వాబ్ సంస్థ ప్రధానకార్యదర్శి చొక్కారావు గొర్రె వెంకటరెడ్డితోపాటు పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంధుల పాఠశాల నిర్వహణార్థం గొర్రె వెంకటరెడ్డి 25వేలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగిరి ఉన్నత పాఠశాలలో పని చేస్తున్నప్పటి నుంచి వెంకటరెడ్డితో సాన్నిహిత్యం ఉందన్నారు. అంధుల పాఠశాల నిర్వహణకు రూ.25 వేలు అందజేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో జగన్‌మోహన్‌రావు, దామోదర్‌రావు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


ఆవిష్కరిస్తున్న డీఈఓ చైతన్య

నల్లగొండ విద్యావిభాగం: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను డీఈఓ జైనిచైతన్య ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు భిక్షంరెడ్డి, కొండకింద రాఘవులు, రవీందర్, అంజిరెడ్డి, నరేందర్‌రెడ్డి, విజయ్‌ప్రసాద్, శివలింగయ్య, జాన్‌ఖాన్, వినాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేదరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

నల్లగొండ రూరల్: మేదరి సంఘం క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరాయుడు, రాష్ట్రకార్యదర్శి జొర్రీగల శ్రీనివాసు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి నోముల శ్రీనివాస్, పరమేష్, యాదగిరి, విజయ్, రమాదేవి, యాదమ్మ, హరికుమార్, ఆంజనేయులు, నరేందర్ పాల్గొన్నారు.

కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


ప్రమాణ స్వీకారం చేయిస్తున్న టీఎన్‌జీవోస్ నాయకులు

పానగల్: జిల్లా కురుమసంఘం క్యాలెండర్‌ను స్థానిక టౌన్‌హాలులో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రమేష్, ప్రధానకార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులు బీరప్ప, ఆంజనేయులు మాట్లాడారు. అందిరాల పరమేష్, బి.శ్రీనివాసులు, కె.అంజయ్య, ఎం.స్వామి, కొండెస్వామి, నర్సింహ, లింగస్వామి, శంకర్, వీర య్య, సైదు లు, గణేష్, జి.నర్సింహ, యాదయ్య, కె.వెంకన్న, ఎ.వెంకన్న పాల్గొన్నారు.

నేటి నుంచి నిరంతర విద్యుత్

- వ్యవసాయానికి 24 గంటలు సరఫరా
- ఉమ్మడి జిల్లాలో 3.7 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

నల్లగొండక్రైం : వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ప్రభుత్వ హయాంలో కరెంట్ కష్టాలతో అల్లాడి.. తీవ్ర కరువు పరిస్థితులు ఎదుర్కొన్న రైతులకు మంచి రోజులు వచ్చాయి. వ్యవసాయానికి 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి రైతాంగం నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ అంధకారమవుతుందన్న ఆంధ్రపాలకుల అపోహలను పటాపంచలు చేస్తూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాలన ఊహించని రీతిలో సాగుతోంది. రాష్ట్ర మంతటా విద్యుత్ వెలుగులు వెలిగించడమే గాకుండా నేటి నుంచి రైతాంగానికి 24 గంటల పాటు విద్యుత్ సరఫరాను అందించనున్నారు. ఇందుకోసం ముందుగానే ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరం 2018 అర్ధరాత్రి నుంచే నిరంతర విద్యుత్ సరఫరా చేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 3.7లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నా యి. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు సోమవారం నుంచి ప్రయోగాత్మకంగా నిరంతరంగా సాగుకు విద్యు త్ సరఫరా చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న అమలులో జాప్యం చేస్తుందని నిరూపించింది.

ఉమ్మడి జిల్లా అంతటా ఏర్పాట్లు...

గత ప్రభుత్వాల హయాంలో 6,7గంటలు మాత్రమే రైతులకు విద్యుత్ సరఫరా కాగా, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యుత్ సంక్షేమ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి 9గంటలు విద్యుత్‌ను సరఫరా చేశారు. గృహ అవసరాలకు సైతం కోతలు లేకుండా 24గంటల కరెంట్ ప్రభుత్వం అందజేస్తుంది.



నూతన సంవత్సర కానుకగా...

జనవరి 1 నుంచి రైతులకు 24 గంటలు కరెంట్‌ను పూర్తి స్థాయిలో సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ రూ.220 కోట్లతో 172 33/కేవీ ఫీడర్లను ఆధునీకరించింది. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు మరో 9 ఫీడరు అదనంగా సిద్ధం చేశారు.

ఆటోమెటిక్ స్టార్టర్లతో సమస్యలు...

ఇన్నాళ్లు కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితిలో రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను మోటార్లకు అమర్చారు. ఇక నుంచి వాటి అవసరం ఉండదు. వాటిని ఉపయోగించడం వల్ల మోటార్లు కాలిపోవడమే గాకుండా విద్యుత్, నీరు వృథా అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి 24గంటల కరెంట్ సరఫరా ప్రారంభమైనందున రైతులు తమ ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కృష్ణయ్య సూచిస్తున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా అంతటా నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి సర్కిళ్లలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, సూర్యాపేట, హుజూర్‌నగర్,భువనగిరి, చౌటుప్పల్ డివిజన్లు ఉన్నాయి. ఇప్పటికే గృహ అవసరాలకు సింగిల్‌ఫేజ్ 24 గంటల సరఫరా చేస్తున్న ప్రభుత్వం రాత్రి నుంచి వ్యవసాయ కనెక్షన్లకు సైతం త్రిఫేజ్ విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేస్తుంది. దీంతో రైతుల ముఖాల్లో ఆనందం నెలకొంది.

ప్రజలకు ఎంపీ గుత్తా నూతన సంవత్సర శుభాకాంక్షలు



నల్లగొండ, నమస్తే తెలంగాణ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. 2017లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజల ఆకాంక్షలను తీర్చిందన్నారు. అదే విధంగా వచ్చే ఏడాది సైతం ఇంతకు మించి పాలన రాష్ట్ర ప్రభుత్వం అందించనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో నల్లగొండ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలని ఆయన ఆశించారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు.

మందుల సామేల్ శుభాకాంక్షలు



శాలిగౌరారం : ప్రజలకు,నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2017లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి అమోఘమన్నారు. కొత్త సంవత్సరంలో కూడా మరెన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నారని తెలిపారు.

గురుకుల పీజీటీ ఉద్యోగాలకు ఎంపిక



బియ్యాల స్రవంతి, పందిరి హేమలత

గరిడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన గురుకుల పీజీటీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్ టీచర్) ఫలితాల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన ఇద్దరు మహిళలు గణిత విభాగంలో ఉద్యోగాలు సాధించారు. కల్మల్‌చెర్వు గ్రామ పంచాయతీ పరిధిలోని గంగానగర్ గ్రామానికి చెందిన బియ్యాల సత్యం, జానకమ్మల కుమార్తె స్రవంతి ఒకరు. కాగా స్రవంతి ఇటీవల విడుదల చేసిన ఎస్ఐ ఫలితాల్లో ఉద్యోగం సాధించి శిక్షణ పొందుతుంది. అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పందిరి రఘుపతిరెడ్డి భార్య హేమలత సైతం గణిత విభాగంలోనే ఉద్యోగం సాధించింది.

యాదాద్రికి పోటెత్తిన భక్తులు

- కిక్కిరిసిన దర్శనం, ప్రసాదాల క్యూలైన్లు
- శ్రీవారిని దర్శించుకున్న 30 వేల మంది భక్తులు



ప్రసాద విక్రయశాల వద్ద భక్తులు

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. పుష్కరిణి, కల్యాణ కట్ట, ప్రసాదాల విక్రయశాల, ఆలయ తిరువీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు దీరారు. ధర్మదర్శనానికి 5 గంటలు, ప్రత్యేక దర్శనానికి 2గంటల సమయం పట్టింది. శ్రీవారిని సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివుడికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు చేశారు.పాత లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. భక్తుల సందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పట్టణ పోలీసులు డాగ్‌స్క్వాడ్స్‌తో తనిఖీలు నిర్వహించారు.



స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని ఆదివారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు, రైల్వే కమిషనర్ ప్రణీత్‌కుమార్, తెలంగాణ జెన్‌కో డైరెక్టర్ అశోక్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో అర్చకులు, అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం కల్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి ఆశీస్సులు అందజేశారు.

అందరి సహకారంతో సమగ్రాభివృద్ధి

- పథకాల అమలులో జిల్లా అగ్రభాగం
- మైనింగ్ ద్వారా జిల్లాకు రూ.35కోట్ల ఆదాయం
- నూతన జిల్లాకు 3 అవార్డులు : కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్
- భూరికార్డుల ప్రక్షాళన పూర్తి : జేసీ నారాయణరెడ్డి

నీలగిరి : 2017లో మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల, ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా సహకారంతో ఈ సంవత్సర కాలంలో ఎంతో అభివృద్ధి సాధించాం... ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలులో జిల్లాను అగ్రభాగంలో ఉంచడంతో పాటు దేశ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు వచ్చేలా కృషి చేశామని జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. అదివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జేసీ నారాయణరెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు అన్ని విభాగాల్లో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా వాటిని ప్రజలకు చెరవేస్తూ అభివృద్ధి సాధించామన్నారు. 2018లో కూడా ఇదే విధంగా అందరి సహాయ సహకారాలతో ముందుకు సాగుతూ జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. అన్ని కార్యక్రమాలు, పథకాలు విజవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. రెండు పడకల గదుల నిర్మాణం అలస్యంగా ప్రారంభమైనా.. తరువాత వేగం పుంజుకుని మొదటి దశలో 948 గృహాలు గ్రౌండింగ్ చేసి రెండో దఫా 5వేల ఇళ్లకు టెండర్లు పిలిచామన్నారు. గొర్రెల పంపిణీలో12,300 యూనిట్లను అందజేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో 1.78మొక్కలు నాటి 5శాతం ఉన్న అటవీ శాతాన్ని 9శాతానికి పెంచామన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీల్లో అమృత్ పథకంలో రూ.202.5కోట్లతో పనులు చేపట్టామన్నారు. జిల్లాలో రైతాంగానికి రూ.39కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు రూ.1328కోట్ల రుణాలు మాఫీ, ఈ ఏడాది రూ. 1185.60కోట్ల రుణాలు అందజేశామని తెలిపారు. రూ.60లక్షలతో దొండ, రూ.3కోట్లతో నిమ్మ, రూ.15కోట్లతో బత్తాయి, రూ.70లక్షలతో న్యూరైతు బజార్ ఏర్పాటు చేశామన్నారు. రూ.20కోట్లతో మతాశిశు అరోగ్య కేంద్రం, రూ.6.6కోట్లతో అదనపు బ్లాక్, రూ.32లక్షలతో ఐసీయూ, రూ.40లక్షలతో వెల్‌నెస్ సెంటర్, రూ.కోటితో దవాఖాన అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. జిల్లాలో 4776 మందికి కేసీఆర్ కిట్లు అందజేసినట్లు తెలిపారు. రూ.335కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జిల్లాలో ప్రారంభించిన మన ఇంటి లక్ష్మి కార్యక్రమానికి దేశ స్థాయిలో స్కాచ్ అవార్డు, అదే విధంగా ప్రజలకు అందుతున్న వైద్యంపై కూడా జిల్లాకు దేశస్థాయిలో అవార్డు, ఆరోగ్యలక్ష్మి అమలులో జిల్లాకు రాష్ట్ర ఎక్సలెన్స్ అవార్డు వచ్చిందని వివరించారు. 226 గుడుంబా కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థికసాయం అందజేశామని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా 4.85లక్షల చీరలను నిరుపేదలకు పంపిణీ చేశామన్నారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలకు సంబంధించి ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఏడాదిలో 4050 మంది వివాహాలకే డబ్బులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 211 చెరువుల్లో రూ.3.17కోట్లతో చేప పిల్లలను వేశామని, నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో భాగంగా టీఎస్‌ఐపాస్ ద్వారా సుమారు రూ.26కోట్లతో 65 పరిశ్రమలను ఏర్పాటు చేసి 5403 మందికి ఉపాధి కల్పించినట్లు వివరించారు. ఆపద్బంధు, ఆసరా, ఒంటరి మహిళా పింఛన్లను అందజేస్తూ నిరుపేదలకు చేదోడుగా ఉంటుందన్నారు. ప్రజా అవసరాల కోసం రూ.50లకే క్యూబిక్ మీటర్ చొప్పున ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా జిల్లాకు రూ.39 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, చిత్రంలో జేసీ నారాయణరెడ్డి

ఒక్క ఫ్లోరిన్ కేసు నమోదు కాలేదు...

జిల్లాలో ఈ సంవత్సరం ఒక్క ఫ్లోరిన్ కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ఉన్న ఫ్లోరిన్ వ్యాధిగ్రస్తులకు చికిత్స అందజేయడం జరుగుతుందన్నారు. వారికి పింఛన్లు సైతం అందజేస్తున్నామన్నారు. జిల్లాలో మిషన్ భగీరధ కార్యక్రమం పూర్తి చేస్తే శాశ్వతంగా ఫ్లోరిన్ సమస్య పరిష్కారం అవుతుంది. మిషన్ భగీరథ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

విజయవంతంగా భూరికార్డుల ప్రక్షాళన -జేసీ నారాయణరెడ్డి

జిల్లాలో మూడున్నర నెలలపాటు రెవెన్యూ ఉద్యోగులు కలెక్టర్ మార్గదర్శకాల ప్రకారం విజయవంతంగా నిర్వహించామని జేసీ నారాయణరెడ్డి తెలిపారు. జిల్లాలో 566 రెవెన్యూ గ్రామాలు ఉండగా సుంకిశాల, నందిపాడు, విజయపురి గ్రామాలు మినహా అన్ని గ్రామాల్లో పూర్తి చేశామన్నారు. జిల్లాలో మొత్తం 94.5శాతం రెవెన్యూ ప్రక్షాళన పూర్తైందన్నారు. భూమిని పార్ట్-ఏ,బీ,సీలుగా విభజించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 17,07,111భూమి ఉండగా వాగులు, వంకలు పోగా 16,56,583 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. 15,60.504 ఎకరాలు క్లీయర్‌గా ఉందని 96078 ఎకరాలు వివిధ రకాల వివాదాలు ఉన్నట్లు వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న డిండి, ఎస్‌ఎల్‌బీసీ ఇతర ప్రాజెక్టులకు సంబంధించి మరో 7700 ఎకరాలు భూ సేకరణ చేయాల్సిందని, దానిని ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. సమావేశంలో కలెక్టరేట్ ఏఓ మోతిలాల్, డీపీఆర్వో నాగార్జున పాల్గొన్నారు.